RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి






2లో

## ఉత్తరాఖండ్‌లో లోయలో పడ్డ బస్సు

8మంది మృత్యువాత

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :301 | బుధవారం16 జూలై 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



2లో

## ముగిసిన శుభాంశు శుక్లా రోదసీయాత్ర

క్షేమంగా భూమ్మీదకు చేరుకున్న భారత వ్యోమగామి

ప్రధాని మోడీ తదితరుల శుభాకాంక్షలు



2లో

## కాళేశ్వరం కుంభకోణంలో మరో వికెట్

విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావు అరెస్ట్

ఎసిబి సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తింపు



# జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల్ర సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది.

2లో

### నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?

### బనకచర్లపై ఎపి ప్రభుత్వం పట్టు

### తెలంగాణ లేఖతో సమస్య జలవివాదాలు



గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న (బుధవారం) సమావేశం కానున్నారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాల సీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. ఢిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తిభవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు రాష్ట్రాల తరఫున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదావేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు తెలిసింది.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42-శాతం రిజర్వేషన్లు

గవర్నర్ వద్దకు చేరిన ఆర్డినెన్స్ ముసాయిదా



2లో



2లో

## అసెంబ్లీ ఆవరణలో ఆషాడబోనాలు

బంగారు మైసమ్మకు పూజలు చేసిన స్పీకర్

## బిసిల్లో ముస్లింలకు చోటు తగదు



### దీనిపై బిజెపి త్వరలోనే ఉద్యమిస్తుంది: బండి

కరీంనగర్:,మనసాక్షి:తెలంగాణలో అమలు చేయనున్న 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు ఇస్తే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. అదే జరిగితే అసెంబ్లీ లోపల, బయటా బీజేపీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. బీసీ జాబితా నుంచి ముస్లింలను తీసేస్తేనే మద్దతిస్తామని చెప్పారు. ముస్లింలకు బిసిల్లో చోటు కల్పించడం కేవలం ఓటుబ్యాంక్ రాజకీయలు తప్ప మరోటి కాదన్నారు. తెలంగాణలో12 శాతమున్న ముస్లిలంకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారా.. 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడమేంటని ప్రశ్నించారు. అలాగైతే బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమేనని అన్నారు. అతి త్వరలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమిస్తామని తెలిపారు.

బనకచర్లపై తెలంగాణ వాదనను గట్టిగా విన్పించాలని

సీఎం రేవంత్ కు బండి సంజయ్ సూచించారు. బనకచర్ల విషయలో రాజకీయాలకు అతీతంగా సీఎంకు అండగా ఉంటామని వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు- చెప్పారు.

## గోదావరిని కావాలనే ఎండబెడుతున్నారు

హైదరాబాద్: ,మనసాక్షి



'గోదావరిని కావాలనే ముఖ్యమంత్రి ఎండబెడు తున్నారు. కాళేశ్వరం సాక్షిగా నేను చెప్పిన మాటలకు కట్టుబడి ఉన్నాను. కేసీఆర్‌కు మూడు రోజులు టైమ్ ఇస్తే కన్నెపల్లి పంప్‌హౌజ్ మోటార్లు ఆన్‌చేసి చూపిస్తాం. ఏ పంప్‌హౌజ్ దగ్గరైనా చర్చ పెడదాం. కాళేశ్వరంలో అన్నీ బాగానే ఉన్నాయి. ఏవీ కూలలేదని నిరూపిస్తాం. రైతుల సమక్షంలో చర్చకు ముఖ్యమంత్రి వచ్చినా మంత్రి వచ్చినా నేను సిద్ధం' అని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 'కేసీఆర్ హయాంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని సీఎం అబద్ధాలు మాట్లాడారు. 6.47 లక్షల రేషన్ కార్డులను కేసీఆర్ ప్రభుత్వంలో పంచాం. గతంలో కేసీఆర్ జిల్లా పర్యటనలకు వచ్చినపుడు కొత్త కార్యక్రమాలు ప్రకటించేవారు. తుంగతుర్తి సభలో సీఎం తిట్లు తప్ప ఏమీ ఇవ్వలేదు. నా ఆస్తులు, రేవంత్ ఆస్తుల గురించి మీడియానే విచారణ జరపాలి' అని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ మాట్లాడుతూ..

భారాస హయాంలో తుంగతుర్తి నియోజకవర్గానికి గోదావరి నీళ్లు ఇచ్చామని, సాగర్ నీళ్లు తమకు రాకుండా ఖమ్మం తీసుకెళుతుంటే మంత్రి ఉత్తమ్ మాట్లాడటం లేదని తెలిపారు.



2లో

## కేరళ నర్స్ నిమిషకు భారీ ఊరట

యెమెన్‌తో కేంద్రం చర్చలు ఫలవంతం

ఉరి అమలు తాత్కాలికంగా వాయిదా



2లో

## నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలి

ఫార్మసీ,లా కాలేజీల ఏర్పాటు చిరకాల కోరిక

మహాత్మాగాంధీ వర్సిటీ ప్రతిష్టను పెంచాలి

నల్లగొండ విద్యారంగ అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి



2లో

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

మార్నింగ్ వాక్ చేస్తున్న సిపిఐ నేతపై కాల్పులు

కాల్పుల్లో చందునాయక్ అక్కడికక్కడే మృతి

పది బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

## దేశవ్యాప్తంగా ఓటర్ల సమగ్ర సవరణ



2లో

# ఉత్తరాఖండ్‌లో లోయలో పడ్డ బస్సు

## 8మంది మృత్యువాత

నైనిటాల్: ఉత్తరాఖండ్ లో ఘోర ప్రమాదం జరిగింది.. టూరిస్ట్ వాహనం అదుపుతప్పి లోయలో పడటంతో 8 మంది మృతి చెందారు. మంగళవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఇద్దరు మహిళలు ఉన్నట్లు తెలుస్తోంది. ఉత్తరాఖండ్ లోని పిథోరాగఢ్ మూవాని ప్రాంతంలో జరిగింది ప్రమాదం.పిథోరాగఢ్ లో యాత్రికులను తీసుకుళ్తున్న వాహనం అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది.ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్



బృందాలు ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.లోయలో పడ్డ మృతదేహాలను వెలికితీసి.. క్షతగాత్రులను రక్షించేందుకు శ్రమిస్తున్నారు. గాయపడ్డవారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. 13 మంది ప్రయాణికులతో వెళ్తున్న టూరిస్ట్

వాహనం మున్సియారి నుండి బోక్తా గ్రామానికి వెళుతుండగా ప్రమాదం జరిగినట్లు– తెలుస్తోంది. భందారి గ్రామ వంతెన సమీపంలో రోడ్డు పక్కన ఉన్న లోయలోకి పడిపోయింది వాహనం. గమ్యస్థానానికి కేవలం 25 అడుగులు దూరంలోనే ప్రమాదం జరిగింది.వాహనంలో ఉన్నవారంతా బోక్తా గ్రామానికి చెందినవారని తెలుస్తోంది.

# ముగిసిన శుభాంశు శుక్లా రోదసీయాత్ర

కాలిఫోర్నియా: భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసీయాత్ర ముసిగింది. ఆయన తిరగి క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. యాక్సియం–4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం ఐఎస్ఎస్‌కి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తిరిగి భూమిపైకి చేరుకున్నారు. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు. మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్స్‌లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు సురక్షితంగా దిగారు. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం–4 కమాండర్ పెగ్గీ విట్సన్ తెలిపారు.

అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం–4 మిషన్ బృందం.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ–విస్నియెస్కీ, టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే.ఇకపోతే శుభాంశు శుక్లా తిరిగి భూమికి చేరుకోవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఆయన తిరిగి భూమికి వచ్చిన సందర్భంగా స్వస్థలం లక్నోలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు.

# అసెంబ్లీ ఆవరణలో ఆషాడబోనాలు

## బంగారు మైసమ్మకు పూజలు చేసిన స్పీకర్

హైదరాబాద్ శాసనసభ ఆవరణలోని బంగారు మైసమ్మ దేవాలయంలో ఆషాఢ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఆషాఢ మాసం బోనాలలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహాచార్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# కాళేశ్వరం కుంభకోణంలో మరో వికెట్

హైదరాబాద్:ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నీటి పారుదల శాఖ విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావును ఎసిబి అధికారులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. బంజారాహిల్స్‌లో మురళీధరరావు నివాసంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం ఆయనను ఎసిబి అధికారులు అరెస్ట్ చేసినట్టు సమాచారం. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ ప్రాంతాలలో పది చోట్ల ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. మురళీధర్ రావుకి సంబంధిం చిన కుటుంబసభ్యులు బంధువుల ఇళ్లల్లో కూడా తనిఖీలు చేపట్టారు.

ఈ క్రమంలో భారీగా అక్రమ ఆస్తులను ఎసిబి అధికారులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మురళీధర్‌రావు కీలకంగా వ్యవహరించిన విషయం విదితమే. కాళేశ్వరం ప్రాజెక్టు సబ్ కాంట్రాక్టుల కేటా యింపుల్లో భారీగా అవకతవకలు జరిగినట్టు– ఎసిబికి ఫిర్యాదులు వచ్చాయి. వాటి ఆధారంగా ఎసిబి అధికారులు జరిపిన సోదాలలో కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన పత్రాలు లభిం చినట్లు సమాచారం. ఇలా ఉండగా మాజీ ఇఎన్సీ మురళీధర్ రావును ఇటీవల కాళేశ్వ రం కమిషన్ విచారించిన విషయం తెలిసిందే. కాళేశ్వరం కమిషన్ జరిపిన విచారణలో మురళీధర్‌రావును అడిగిన ప్రశ్నలకు, తనకు తెలియదని, మర్చిపోయానంటూ సమాధానం చెప్పారు. ఇక విజిలెన్స్ నివేదికలోనూ మాజీ ఇఎన్సీ మురళీధర్ రావు పేరును చేర్చించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మురళీధర్‌రావు పదవీవిరమణ పొందగా, ఆ తర్వాత ఆయన పదవీకాలాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పొడిగించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆయన కొంతకాలం పాటు– పదవిలో ఉన్నారు. మేడిగడ్డ కుంగిపోయిన ఘటన పై విజిలెన్స్ నివేదిక తర్వాత మురళీధర్‌రావును ప్రభుత్వం తొలగించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలపై ఎసిబి కూడా రంగంలోకి దిగి విచారణ జరిపింది. ఈ క్రమంలో కాళేశ్వ రం

ప్రాజెక్టులో గతంలో కీలకంగా పనిచేసిన అధికారుల అవినీతిపైన దృష్టిసారించిన ఎసిబి ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా పని చేసిన నూనె శ్రీధర్‌లను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మాజీ ఇఎన్సీ మురళీ ధర్ రావు ఇంట్లో సోదాలు నిర్వహించిన ఎసిబి అధికారులు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన ఉన్నారన్న అభియోగంపై ఆయన్ను తాజాగా అదుపులోకి తీసుకుంది. కాళేశ్వరం, మేడిగడ్డ అవినీతి, అవకతవకలపై ఇప్పటికే విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అనేక మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. విజిలెన్స్ శాఖ విచారణ అనంతరం 17 మందిపై చర్యలకు సిఫార్సు చేయగా అందులో మాజీ ఇఎన్సీ మురళీధర్‌రావు కూడా ఉన్నారు.



# జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్

**న్యూఢిల్లీ/హైదరాబాద్:** ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేంద్రంపై పరోక్షంగా ఒత్తిడిపెంచి ఒక్కో పనిని సానుకూలం చేసుకుంటున్నారు. ఈక్రమంలో బనకచర్లపై తెలంగాణను ఒప్పించేందుకు కేంద్రంతో భేటీ ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో బనకచర్లపై నేరుగా చర్చ అని చెప్పకుండా జలవివాదాలపై అంటూ..కేంద్రమంత్రి పాటిల్ ఇరు రాష్ట్రాల సిఎంల భేటీకి నేడు ఆహ్వానించారు. అయితే ఈ ఎత్తుగడను ముందే పసిగట్టిన తెలంగాణ ఈ భేటీలో జలవివాదాలు తప్ప బపనకచర్లపై చర్చుండరాదని మెలికపెట్టి లేఖ రాసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారంలో కృష్ణా, గోదావరి జలాల గురించి మాత్రమే చర్చించాలని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది చేయకుండా కేవలం బనకచర్లపై చర్చించడం కుదరదని తేల్చిచెప్పింది. దీంతో కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను చర్చకు ఆహ్వానించిన క్రమంలో ఈ సమావేశం ఉంటుందా లేదా అన్నది అనుమానంగా మారింది. ఇరు రాష్ట్రాల మధ్యజలవివాదాల పరిష్కారం కోసం అంటూ బుధవారం తెలంగాణ, ఎపి సిఎంలు కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఎపి సింగిల్ ఎజెండా ఇచ్చింది. అయితే నేటి భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం తన లేఖలో పేర్కొంది. కృష్ణాపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను ప్రభుత్వం అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, డిండి ప్రాజెక్టులకు జాతీయహోదాను ప్రభుత్వం అజెండాగా పంపించింది. ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని ప్రభుత్వం కోరింది. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే నేటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న బుధవారం సమావేశం కావాలని నిర్ణయించారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

**హైదరాబాద్:,మనసాక్షి:**

తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదా రాజ్‌భవన్‌కు చేరింది. ఇటీవలే కేబినేట్ ఆమోదించిన రిజర్వేషన్ బిల్లుకు ఆర్డినెన్స్ తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో పంచాయతీరాజ్ చట్టంలో సవరణల ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది.

పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 క్లాజ్–ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఆ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు అమలవుతాయని ఉంది. అందులో 50శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగిస్తూ సవరించాలని నిర్ణయించారు. పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు హైకోర్టు విధించిన గడువు సమీపిస్తున్నందున.. ఆర్డినెన్స్ ద్వారా చట్టసవరణ అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పంచాయతీ రాజ్ శాఖ ఈ ఫైలును న్యాయశాఖ ఆమోదించిన తర్వాత మంత్రి, సీఎం ఆమోదంతో ప్రభుత్వం రాజ్‌భవన్‌కు ముసాయిదాగా పంపించింది. గవర్నర్ ఆమోదం పొందితే చట్టసవరణ అమల్లోకి రానుంది. దీనికి అనుగుణంగా డెడికే–టె–డ్ కమిషన్ స్థానిక సంస్థలకు రిజర్వేషన్లను సిఫార్సు చేయనుంది. వాటి ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించనుంది. పంచాయతీ ఎన్నికలను సెప్టెంబరు 30 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే.

# దేశవ్యాప్తంగా ఓటర్ల సమగ్ర సవరణ

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో అన్ని పార్టీల సూచనలు తీసుకుంటున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. బీహార్‌లో ఈసీ సంస్కరణలను టీడీపీ బృందం స్వాగతించింది. గంట సేపు కేంద్ర ఎన్నికల కమిషనర్‌లతో టీడీపీ నేతలు చర్చించారు. ఆగస్టు – జనవరి మధ్య ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ జరుగనుందని సీఈసీ తెలిపారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించాలని పార్టీ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. అపోహలకు చోటులేకుండా సంస్కరణలు అమలు చేయాలని సూచించారు. ప్రత్యేక యాప్ ద్వారా ఓటరు జాబితా సవరణ చేయాలని శ్రీకృష్ణదేవరాయలు కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో దేశ వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించనున్న నేపథ్యంలో సీఈసీకి తెలుగుదేశం పార్టీ 7 సూచనలు చేసింది. దిల్లీలో సీఈసీని కలిసిన తెదేపా నేతల బృందం ఈమేరకు పార్టీ తరఫున వినతిపత్రం అందించింది. ఎస్ఐఆర్‌ను ఏపీలో అమలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ధ్రువపత్రాల విషయంతో పాటు– ఓట్ల తొలగింపుపై ప్రజల్లో నెలకొన్న అపోహలపై సందేహాలను లేవనెత్తింది. ఎస్ఐఆర్ వల్ల ఎలాంటి నష్టం వాటిల్లదని, ఎవరి ఓట్లు– తొలగించబోమని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని తెదేపా నేతలు తెలిపారు. తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, లావు శ్రీకృష్ణదేవరాయలు, కూన రవికుమార్ తదితరులు సీఈసీని కలిసిన వారిలో ఉన్నారు. ఓటర్ల జాబితా ధ్రువీకరణను బలోపేతం చేయాలని,కాగ్ ఆధ్వర్యంలో ఏడాదికోసారి థర్డ్ పార్టీ ఆడిట్ నిర్వహించాలి. ఓటర్ల జాబితా రూపొందించడంలో ఏఐ సాయం తీసుకోవాలని టిడిపి సూచించింది.ఆధార్ సహాయంతో నకిలీ ఎపిక్ నంబర్లను గుర్తించాలని,. ఇంక్ ఆధారిత ధ్రువీకరణ స్థానంలో బయోమెట్రిక్ వెరిఫికేషన్ పక్రియను అమలు చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లను భాగస్వాములను చేయాలి. డ్రాఫ్ట్ రోల్స్‌ను ముందస్తుగా బీఎల్‌ఏలతో పంచుకోవడాన్ని తప్పనిసరి చేయాలని కోరింది. ఓటర్ల చేర్పులు, తొలగింపులకు సంబంధించి జిల్లాల వారీ డేటాను కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటు–లో ఉంచాలి.

# నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలి

**హైదరాబాద్:** నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేది నా ప్రధాన ధ్యేయం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండలో ఫార్మసీ కాలేజీ,లా కాలేజీ ఏర్పాటు– చేయాలనేది తన చిరకాల కోరిక అన్నారు.ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నాం అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నల్గొండ అభివృద్ధి పై మంత్రి కోమటి రెడ్డి సమీక్ష నిర్వహించారు. నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని,వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి పేర్కొన్నారు.

డా.బి.ఆర్.అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి,మహాత్మా గాంధీ యూనివర్సిటీ–,కాలేజీ,స్కూల్ ఎడ్యుకేషన్ పై ఆ శాఖ ఉన్నతాధికారుతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమని దాని ఖ్యాతిని పెంచేలా వీసీ,రిజిస్ట్రార్ ,పాలక సభ్యులు పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. యూనివర్శిటీకి ప్రత్యేకంగా 60.22 కోట్ల గ్రాంట్ మంజూరు చేశామని,ఇన్ఫ్రా డెవలప్మెంట్ చేస్తున్నందున కొత్త కోర్సుల పై ఆరా తీశారు. విశ్వవిద్యాలయంలో కొత్తగా ఫార్మసీ,ఎల్ ఎల్ బి,ఎల్ ఎల్ ఎం లాంటి కోర్సులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని వీసీ అల్తాఫ్ హుస్సేన్ మంత్రిని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి అన్ని విధాల ప్రయత్నిస్తు న్నామని అందుకే ఇంత బిజీ షెడ్యూల్లో కూడా విద్యా శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు వచ్చారన్నారు. నల్గొండలో యూనివర్సిటీ– కాలేజ్ ఆఫ్ ఫార్మసి,లా కాలేజీ ఏర్పాటు– చేయాలనేది నా చిరకాల కోరికనీ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని త్వరలో నూతన కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

హైదరాబాద్: హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో కాల్పుల కలకలం రేగింది. సీపీఐ నేత చందు నాయక్‌పై ప్రత్యర్థులు కాల్పులు జరిపారు. మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు– చేసుకుంది. శాలివాహననగర్‌లోని పార్క్ వద్ద సీపీఐ నేతపై దుండగులు కాల్పులు జరిపారు. మంగళవారం ఉదయం చందు నాయక్ వాకింగ్ చేసి ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రత్యర్థులు కాపు కాచి మరీ హత్య చేశారు. స్నేహితులతో కలిసి నడుచుకుంటూ వెళ్తున్న ఆయనను అడ్డగించిన ప్రత్యర్థులు ముందుగా అతడి కళ్లలో కారం కొట్టారు. దీంతో భయాందోళనకు గురైన చందు అక్కడి నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయితే చందును వెంటాడి వెంబడించి మరీ గన్‌తో నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు దుండగులు. దీంతో చందు నాయక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆపై అక్కడి నుంచి దుండుగలు స్విఫ్ట్ కారులో పరారయ్యారు. హత్య సమయంలో ఐదుగురు ఉన్నట్లు ప్రాథమిక అంచనా. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని చందు నాయక్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాత కక్షలే హత్యకు కారణాలుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నాగరకర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన చందు నాయక్ కుటుంబంతో చైతన్యపూరిలో నివాసం ఉంటున్నారు. మృతుడు గతంలో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సీపీఐ నేత చందు నాయక్ హత్యపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యను స్థానిక నేతలు ఖండించారు.

# కేరళ నర్స్ నిమిషకు భారీ ఊరట

న్యూఢిల్లీ: యెమెన్‌లో కేరళ నర్సు నిమిష ప్రియకు భారీ ఊరట దక్కింది. యెమెన్ ప్రభుత్వం చివరిక్షణంలో ఉరిశిక్ష అమలును వాయిదా వేసింది. ప్రస్తుతం యెమెన్ ప్రభుత్వంతో కేంద్రం చర్చలు కొనసాగుతున్నది. కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆమెను రక్షించేందుకు ప్రయత్నిస్తుంది. ఎట్టకేలకు ఆ ప్రయత్నాలు ఫలించడంతో బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడింది. ఆమె మరణశిక్ష అమలును యెమెన్ వాయిదా వేసినట్లు భారత విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. గతంలో నిర్ణయించిన ప్రకారం.. జులై 16న ఈ శిక్ష అమలుచేయాల్సి ఉండగా.. చివరి క్షణంలో స్థానిక అధికారులు దీన్ని నిలిపివేసినట్లు– సమాచారం. ఈ కేసు మొదలైనప్పటి నుంచి నిమిష ప్రియకు అన్నివిధాలా సాయం చేసేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉంది. నిమిష కుటుంబం.. బాధిత కుటుంబం పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా కొంత సమయం ఇచ్చేలా ప్రయత్నాలు చేశాం. స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ ఆఫీసుతో నిరంతరం సంప్రదింపులు జరిపాం. అవి ఫలించి మరణశిక్ష అమలును వాయిదా వేసేందుకు యెమెన్ అధికారులు అంగీకారం తెలిపారని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో బ్లడ్ మనీ తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులు జరిపిన సంగతి తెలిసిందే. ఆ చర్చలు కూడా సానుకూలంగా జరుగుతున్నట్లు సమాచారం. బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.6కో) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధమైంది. ఇందుకు వారు అంగీకరిస్తే.. నిమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది.ఉరికి కేవలం కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉన్న క్రమంలో మోడీ సర్కార్ చేసిన ప్రయత్నాలు ఫలించి ఉరితీతు తాత్కాలికగా వాయిదా వేశారు.

# తొలగింపులు కొనసాగిస్తే రాజ్యాంగమే ఉండదు..!

**సూర్యాపేట,జులై 15,మన సాక్షి:**




కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంలోని కొన్ని అంశాలను తొలగించేందుకు ప్రయత్నిస్తుందని,ఇలా తొలగించుకుంటూ పోతే చివరకు రాజ్యాంగమే ఉండదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం తిరుమల బాంకెట్ హాల్లో జరిగిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సూర్యాపేట జిల్లా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కుల ద్వారానే ప్రజలందరూ అన్ని రకాల ఫలాలు పొందుతున్నారని పేర్కొన్నారు. గత పదిహేను అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్వకేట్ రక్షణ కోసం ఎటువంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు. రాష్ట్రంలో నెల రోజులలో కొత్త జిపి, పిపిల నియామకం కోసం ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. ప్రస్తుతం ఈ అంశం హైకోర్టు పరిధిలో పెండింగ్ లో ఉన్నందున సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నూతనంగా ఏర్పాటయ్యే కోర్టులలో స్థానికులకు అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. బార్ అసోసియేషన్లు అందరికీ సమన్వయంగా ఉండాలన్నారు. టిపిసిసి లీగల్ సెల్ న్యాయవాదులు టీం వర్క్ గా పని చేయాలని సూచించారు.

సూర్యాపేట జిల్లా టిపిసిసి లీగల్ సెల్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో స్వరాష్ట్రం కోసం పోరాడిన వారిగా సూర్యాపేట జిల్లా న్యాయవాదులకు గుర్తింపు దక్కిందని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలో ఆర్డీవో కార్యాలయం తో పాటు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, జిల్లా జడ్జి కోర్ట్ సాధించుకునేందుకు సూర్యాపేట న్యాయవాదులు ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమాశంకర్, రాష్ట్ర కార్యదర్శి రోషన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిమ్మనబోయిన రమేష్, న్యాయవాదులు టేకులపల్లి శ్రీనివాసరావు, మేడిగా ఈశ్వర్ కుమార్, రఘుపతి రెడ్డి, సీనేపల్లి సోమేశ్వరరావు, బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్, ఏజిపి ఎండి షఫీ ఉల్లా, కోణం రఘురామయ్య, దోరేపల్లి రమేష్, మారపాక వెంకన్న, పత్తిపాక రాధాకృష్ణ, పసల బాలరాజు, అనంతుల సందీప్ గౌడ్,సరిత, పల్లా పరమేష్, కట్టా సుధాకర్ గోబ్బి నవీన్, సతీష్, వీరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాస్వామ్య సెక్యులర్ పార్టీ..!

**మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ పెద్దపీట**

**దర్గా ఘాట్ రోడ్డుపై రాజకీయాలు వద్దు**

**ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**

**నల్గొండ ,జూలై 15, మన సాక్షి.**



కాంగ్రెస్ ప్రజాస్వామ్య సెక్యులర్ పార్టీ అని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు.మంగళవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు.సీఎం రేవంత్ నాయకత్వంలో రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్నామని తెలిపారు.బిజెపి మతతత్వ పార్టీ అని మైనార్టీలపై దాడులు చేస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. మతాల పేరుతో కులాల పేరుతో రెచ్చగొడుతుందని ఆరోపించారు.అందులో భాగంగానే సీనియర్ కాంగ్రెస్ నేత అయిన డాక్టర్ హఫీజ్ ఖాన్ కు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా అవకాశం కల్పించడం జరిగిందన్నారు.పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండపట్టణంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాడని పేర్కొన్నారు. విలేకరుల సమావేశం అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నూతనంగా నియమితులైన డాక్టర్ ఎంఏ హఫీజ్ ఖాన్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రత్యేక ఆహ్వానితులు మహమ్మద్ ఇంతియాజ్ హుస్సేన్, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమద్, ఇంతియాజ్ అలీ, ఆమేర్, ఇబ్రహీం, టీఎస్ మేసా అధ్యక్షులు డాక్టర్ ఏఏ ఖాన్, అజ్జు, మహమ్మద్ షరీఫ్, బురాన్ షరీఫ్, హైమద్, ఎంఏ ఖయ్యూం బాబా, శ్రీనివాస్, భాస్కర్, కిన్నెర అంజి, పోలే జయకుమార్, గాలి నాగరాజు,గాలి రవి, పెరిక అంజయ్య పాల్గొన్నారు.

# ఘనంగా శీతల భవాని పండుగ

**మిర్యాలగూడ,జూలై 15, మన సాక్షి:**



గిరిజనుల కట్టు బొట్టు వేషధారణ ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు అతి పవిత్రంగా ఉంటాయి. ప్రకృతిని పూజించడం, ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకత. అలాగే పండుగ సందర్భాల్లో పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తుంది.ప్రతి సంవత్సరం పెద్ద పుసల కార్తె మొదటి లేదా రెండో మంగళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా సీత్లా పండుగను జరుపుకోవడం ఆనవాయితి ఈ పండుగను ఈ రోజు అడవిదేవులపల్లి మండలం బంగారికుంట తండాలో అందరూ కలసికట్టుగా నిర్వహించు కున్నాము. అయితే గిరిజనులకు తాము జరుపుకునే పండగల్లో మొదటి పండుగా సీత్లా పండుగ కావడం విశేషం.

**కన్నెపిల్లలచే దేవతలకు నైవేద్యం:**

సీత్ల భవాని విగ్రహాలకు జాజి రంగు పూసి మామిడి తోరణాలను దేవతా మూర్తుల చుట్టూ కట్టి అందంగా అలంకరిస్తారు. పండుగకు ఒకరోజు ముందు జొన్నలు, పప్పుధాన్యాలు నానబెట్టి మరుసటి రోజు పండుగ రోజు వండుతారు. దీనిని ఘుగ్రీ అని,వాసిడో అని అంటారు. వండిన ఆ పదార్థాన్ని ముందుగా పెళ్లికాని యువతుల చేత దేవతలకు నైవేద్యంగా చెల్లిస్తారు.అనంతరం గిరిజన యువతి యువకులు, వారి తల్లిదండ్రులు పెద్దఎత్తున మేళతాళాలతో గిరిజన వేషధారణలతో దేవాలయానికి గొర్రెపోతులను దేవతలకు బలి ఇవ్వడం కోసం తీసుకొస్తారు.సీత్ల మాతలకు గిరిజనులు వారివారి ఇంటి వండుకొని తీసుకొచ్చిన లాప్సి (పాయసం)ని పూజలో ఉంచి గొర్రె పోతులపై నీళ్లు పోసి జడిపి ఇప్పిస్తారు. అనంతరం ఆ గొర్రెపోతులను భవానీల ముందు బలి ఇస్తారు.బలి అనంతరం గొర్రెపోతుల పొట్టలోని పేగులను బయటకు తీసిఏడుగురు భవానీల ప్రతిమల నుంచి లుంకడియా ప్రతిమ వరకు నేలపై పరుస్తారు. అనంతరం యువతులు చెంబులలోతెచ్చిన నీటితో ఏడుగురు ప్రతిమల తో పాటు లుం కడియా ప్రతిమను కూడా జలాభిషేకం చేస్తారు.అనంతరం గొర్రెపోతుల పొట్ట పేగులను ప్రతిమల ముందు పేరుస్తారు. ఆపేగుల పైనుండి పశువులు, గొర్రెలు, మేకలను దాటిస్తారు. ఇలా దాటించడం వలన ఈ పండుగకు దాటుడు పండుగా అని పేరువచ్చింది.ఇలా చేయడం వల్ల పశు సంపదకు ఎలాంటి రోగాలు రాకుండా ఈ ఏడుగురు దేవతలు కాపాడుతాయని గిరిజన ప్రజలు ప్రగాఢ విశ్వాసం కలిగివుంటారని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర కృష్ణ కాంత్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మొల్కచర్ల మాజీ సర్పంచ్ కుర్ర శ్రీను, మాజీ ఎంపీటీసీ కుర్ర కాంతి, గ్రామ పెద్దలు స్వామి, శ్రీను, రవి, రాజు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేదే ప్రధాన ధ్యేయం..!



**- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్లగొండ, జులై 15 ,మన సాక్షి**

నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు.మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని,వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి భావోద్వేగంగా పేర్కొన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి,మహాత్మా గాంధీ యూనివర్సిటీ, కాలేజీ,స్కూల్ ఎడ్యుకేషన్ పై ఆ శాఖ ఉన్నతాధికారుతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమని దాని ఖ్యాతిని పెంచేలా వీసీ, రిజిస్ట్రార్,పాలక సభ్యులు పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. యూనివర్శిటీకి ప్రత్యేకంగా 60.22 కోట్ల గ్రాంట్ మంజూరు చేశామని, ఇన్ఫ్రా డెవలప్మెంట్ చేస్తున్ననుందున కొత్త కోర్సుల పై ఆరా తీశారు. విశ్వవిద్యాలయంలో కొత్తగా ఫార్మసీ,ఎల్ ఎల్ బి,ఎల్ ఎల్ ఎం లాంటి కోర్సులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని వీసీ అల్తాఫ్ హుస్సేన్ మంత్రిని కోరారు.వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి అన్ని విధాల ప్రయత్నిస్తున్నామని అందుకే ఇంత బిజీ షెడ్యూల్లో కూడా విద్యా శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు వచ్చారన్నారు. నల్గొండలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసి,లా కాలేజీ ఏర్పాటు చేయాలనేది నా చిరకాల కోరికనీ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని త్వరలో నూతన కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారూ.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాలేజ్,స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.డిగ్రీ,జూనియర్ కాలేజీల్లో మౌళిక సదుపాయాలపై స్కూల్స్ బలోపేతంపై చర్చించి, అందుకు విద్యాశాఖ అధికారులు అందించాల్సిన సహకారం పై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రభుత్వ కాలేజీలు,స్కూల్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై చర్చిస్తానని చెప్పారు.ఈ సమీక్షలో విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా,సాంకేతిక,ఉన్నత విద్యా మండలి కమిషనర్ దేవసేన, మహాత్మగాంధీ యూనివర్సిటీ వీసీ అల్తాఫ్ హుస్సేన్,రిజిస్ట్రార్ రవి తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాల విద్యార్థిని ఆత్మహత్య..!

**నడిగూడెం,జులై 15,మన సాక్షి:**



ఉరేసుకొని విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న తనుషా మాహలక్ష్మి అను విద్యార్థినిచున్నీతో ఫ్యాన్ కు ఉరి పెట్టుకొని కొనీ ఆత్మహత్య చేసుకున్నది. సోమవారం అర్ధరాత్రి తనుషా మహాలక్ష్మి తన తోటి విద్యార్థిని చున్నీ కావాలని అడిగిందని తెలిపారు. ఇలా ఆత్మహత్య కోసం అడిగింది అని అనుకోలేదని విద్యార్థిని తెలిపారు. తన పక్కన పడుకున్న విద్యార్థిని తెల్లవారుజామున లేచి చూసేసరికి తనుషా మహాలక్ష్మి కనిపించకపోవడంతో క్లాస్ రూమ్ లో గాలించగా తన తరగతి గదిలో చున్నితో ఫ్యాన్ కురేసుకొని వేలాడుతూ కనిపించిందని వెంటనే నైట్ వాచ్మెన్ బుచ్చమ్మ కు తెలపడంతో వాచ్మెన్ నైట్ డ్యూటీ చేస్తున్న ఉపాధ్యాయురాలు సునీతకు తెలిపారు. జరిగిన విషయాన్ని ఉపాధ్యాయురాలు సునీత పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణకు,తెలియజేయడంతో వారు పై అధికారులకు సమాచారం అందించారు.

సమాచారం అందుకున్న డీఈవో అశోక్ హుటాహుటిన పాఠశాలకు చేరుకొని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, నడిగూడెం ఎస్ఐ జి.అజయ్ కుమార్ తో కలసి ఆత్మహత్య గల కారణాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.మునగాల మండలం,కలకోవ గ్రామానికి చెందిన నిమ్మ వెంకటేశ్వర్లు వసుంధర దంపతుల కుమార్తె అయిన తనుషా మహాలక్ష్మి నడిగూడెం లోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఏడవ తరగతి చేరి ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్నది. చదువులో ముందుండే విద్యార్థిని ఆకస్మాత్తుగా ఎందుకు ఆత్మహత్య చేసుకున్నదోనని తెలియటం లేదని ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు తెలిపారు.విద్యార్థిని మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించి పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పాఠశాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# మహిళకు ఆర్థిక సహాయం



**పెన్ పహాడ్,జూలై 15,మన సాక్షి:**

మండల పరిధిలో మాచారం గ్రామ పంచాయతీ, విద్యానగర్ కి చెందిన ఇటికాల సైదమ్మ భర్త ఇటికాల గురువయ్య, ఇటీవళ అనారోగ్యం తో బాధపడుతూ సూర్యాపేట లోని స్వాతి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని యువసేన సభ్యులు హైదరాబాద్ లో ఉన్న రాజేష్ ముదిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి తక్షణ సహాయం గా :5000 యువసేన సభ్యులకు పంపి,సైదమ్మ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేసి వారికి, వారి కుటుంబ సభ్యులకు నైతిక ధైర్యాన్ని ఇవ్వవలసినదిగా యువసేన సభ్యులను కోరడం జరిగింది. రాజేష్ ముదిరెడ్డి ఆదేశానుసారం ఈ రోజు ఉదయం సూర్యాపేట స్వాతి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సైదమ్మ దగ్గరకు యువసేన సభ్యులు వెళ్లి తక్షణ సహాయం గా 5000 రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పెనపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఇటికాల రాజేష్, లోడంగి విజయ్ యాదవ్,గంగారపు సతీష్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు రాజేషన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టియు కృషి



**పెన్ పహాడ్,జూలై 15,మన సాక్షి:**

దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్నటువంటి ఉపాధ్యాయుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు పిఆర్టియు టీఎస్ సంఘం కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని భక్తలాపురం, గాజుల మల్కాపురం, లింగాల, అనాజిపురం, మోడల్ స్కూల్, కేజీబీవీ, పెన్ పహాడ్ తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంధ్యల వినోద్, నల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయ సమస్యల సాధనలో పి ఆర్ టి యు టి ఎస్ సంఘం ముందు ఉంటుందని, బదిలీలకు ప్రమోషన్లకు సంబంధించిన అనేక సమస్యలను పరిష్కరించడంలో పి ఆర్ టి యు టి ఎస్ సంఘం తనదైన ముద్ర వేసి ప్రభుత్వాన్ని ఒప్పించిందని, పెన్ పహాడ్ మండల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పి ఆర్టియులో సభ్యులుగా నమోదయి సంఘాన్ని బలోపేతం చేయవలసిందిగా కోరారు. రాబోయే కాలంలో ఈ హెచ్ ఎస్ విధానాన్ని నూతన పద్ధతిలో తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పెన్నులు పంపిణి



**పెన్ పహాడ్,జూలై 15,మన సాక్షి:**

మండల పరిధిలో మహమ్మదాపురం ప్రాథమిక పాఠశాలలో ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీరామ్ వెంకట్ అధ్యక్షతన స్కూల్ పిల్లలకి స్కూల్ బ్యాగ్స్ నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రీరామ్ వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకి ఉపాధ్యాయులు మంచి ప్రమాణాలతో విద్యను అందించినట్లయితే ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా పిల్లలను తీర్చిదిద్దవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి సత్యం , సలిగంటి నాగయ్య, సముద్రాల శ్రీనివాస్, శ్రీరామ్ శ్రీనివాస్, బిట్టు వెంకన్న, భూక్య సందీప్, సముద్రాల పవన్, మామిడి కరుణాకర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అభినందనలు

**నల్లగొండ,జూలై 15, మన సాక్షి:**



నాసా ఎన్.ఎస్.ఎస్ స్పేస్ అగ్రికల్చర్ ప్రాజెక్ట్స్ లో భాగంగా రాష్ట్ర స్థాయి లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ రెండవ స్థానంలో నిలిచింది.స్థానిక నల్గొండ జిల్లా కేంద్రంలో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ఇటీవల అంతర్జాతీయ నాసా ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆయా పాఠశాలల నుండి స్పేస్ అగ్రికల్చర్ ప్రాజెక్ట్స్ ను

ఆహ్వానించింది.అందులో భాగంగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు చేసిన స్పేస్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ ప్రొడక్షన్ ప్రాజెక్ట్ కి రాష్ట్ర స్థాయిలో రెండవ బహుమతి రావడం పట్ల ఆ పాఠశాల డైరెక్టర్లు మల్లెపాటి శ్రీధర్ , శ్రీవిద్య, ఏ జీ యం సుజిత,కో ఆర్డినేటర్ నాగేశ్వర్ రావు,ప్రిన్సిపాల్ ఎస్.నాగరాజు,డీన్ శేఖర్, సాయి రెడ్డి,పాఠశాల సిబ్బంది వారికి మెమంటోలు ఇచ్చి అభినందించారు.

# మిట్స్ కళాశాలకు డీమ్డ్ యూనివర్సిటీ హోదా..!

## రాయలసీమలోనే తొలి కేంద్ర యూనివర్సిటీ ఇదే

మదనపల్లి, జూలై 15, మన సాక్షి:




మదనపల్లి దగ్గర అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల డీమ్డ్ యూనివర్సిటీ (విశ్వ విద్యాలయం) గా హోదా లభించింది. ఈమేరకు న్యూఢిల్లీలోని యూజీసీ మంగళవారం ప్రకటించింది. మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం విద్యార్థులు, ఆధ్యాపకులు, పాలక వర్గ సభ్యులు, కళాశాల శ్రేణులతో పాటు అన్నమయ్య జిల్లా వాసులు హర్షాతిరేకం వ్యక్తం చేశారు. ఇదొక సరి కొత్త నూతన ప్రస్తానమని విద్యా వేత్తలు అభిప్రాయపడుతున్నారు. 1998లో ప్రారంభమైన ఈ కళాశాల అంచెలంచెలుగా ఎదిగి రెండు దశాబ్దాలుగా అనేక రికార్డులు సృష్టించింది. పరిశోధన, విజ్ఞాన ప్రదర్శనలు, పారిశ్రామిక సహకారాల్లో విశేషంగా రాణించింది. మరెన్నో గుర్తింపులు పొందింది. ఎన్బీఏ, న్యాక్ వంటి సంస్థల గుర్తింపు పొందింది. వీటన్నింటిని పరిగణలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వం నుండి డీమ్డ్ హోదా లభించింది. దీంతో ఈ కళాశాల ఉన్న తంబళ్లపల్లె నియోజక వర్గానికే కాకుండా పక్కనున్న మదనపల్లె నియోజక వర్గంకు కూడా ఇది తలమానికంగా మారింది. ఈ ప్రాంతం వారికి గర్వకారణం కూడా. ఇన్నేళ్ల యూనివర్సిటీ అంటే తిరుపతి, అనంతపురం లేదా పక్కనున్న కర్నాటక, మద్రాస్ లోని యూనివర్సిటీలకు ఉన్నత చదువులకు వెళ్లాల్సి వచ్చేది. వ్యయప్రయాసలకు గురికావాల్సి వచ్చేది. ఇప్పుడు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల యూనివర్సిటీ కావడంతో ఉన్నత చదువులు దగ్గరయ్యాయి. ఈ ప్రాభవంతో మిట్స్ కళాశాల ప్రకాశవంతంగా కన్పిస్తోంది.

# పోలీసు కుటుంబానికి ఆర్థిక చేయూత

సూర్యాపేట,జులై 15,మన సాక్షి:



పోలీసుల చెయుత పథకం మృతి చెందిన పోలీస్ కుటుంబాలకు ఆర్థికంగా ఎంతగానో దోహదపడుతుందని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు.సూర్యాపేట జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పని చేస్తున్న కానిస్టేబుల్ కృష్ణయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగినది. దివంగత పోలీసు సిబ్బంది కుటుంబాల అవసరాలు తీర్చడం లో భాగంగా పోలీసు చేయూత పథకం ద్వారా కానిస్టేబుల్ క్రిష్ణయ్య కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పోలీసు చేయూత పథకం చెక్కును ఎస్పీ కే నరసింహ జిల్లా పోలీసు కార్యాలయంలో కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుందని, కృష్ణయ్య కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు. చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి నెల జీతం నుండి విరాళం అందిస్తున్నారుఅని దింతో ఈ పథకం పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ లు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి కోదాడ డీస్పీ శ్రీదర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజు భార్గవి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, వెల్ఫేర్ ఆర్ ఎస్ ఐ సాయిరాం, కుటుంబ సభ్యులు కిరణ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గడువు తీరిన పాత వస్తువులు వేలం..!

- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ,జూలై 15, మన సాక్షి:



జిల్లా పోలీస్ కార్యాలయంలోని గడువు తీరిన వివిధ రకాల పాత టెంట్లు,ఐటీ విభాగానికి చెందిన కంప్యూటర్లు, పర్నిచర్ వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 19 న ఉదయం 10.00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వేలంలో వివిధ రకాల పాత టెంట్లు,ఐరన్ లీడింగ్ చైన్లు, కార్పెట్లు,హెల్మెట్లు,ఐటీ విభాగానికి చెందిన పర్నిచర్, కంప్యూటర్లు, ప్రింటర్లు,తదితర విడి విభాగాలు వేలం వేయనున్నారని అన్నారు. వేలంలో పాల్గొనేవారు 19 న ఉదయం 10 గంటలకు జిల్లా కార్యాలయంలో నిర్వహించే వేలంలో పాల్గొనగలరని తెలిపారు. పూర్తి వివరాల కొరకు వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ ని సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 8712670169 కోరారు.

# కలుపు యాజమాన్యంపై అవగాహన



నడిగూడెం జులై 15,మన సాక్షి:

మండలం పరిధిలోని సిరిపురం క్లస్టర్ రైతు వేదికలో మంగళవారం వానాకాలం పంటలలో కలుపు యాజమాన్యంపై పాటించాల్సిన పద్ధతులను వ్యవసాయ శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వివరించారు.అధిక దిగుబడి సాధనకు సూచనలు ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ లో చెప్పే విషయాలను రైతులు అవగతం చేసుకోవాలని ఏఈఓ కె. రేణుక సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ల సౌండ్ బాక్సులు తొలగింపు

అర్వపల్లి,జూలై 15,మన సాక్షి:




మన ఇసుక-మన వాహనం ద్వారా ప్రజలకు ఇసుకను సరఫరా చేస్తున్న ట్రాక్టర్ యజమానులకు సౌండ్ బాక్సుల వినియోగం, వాహనం నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడడం ఎంతో ప్రమాదకరమని అర్వపల్లి ఎస్సై ఈట సైదులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తుంగగూడెం ఇసుక రీచ్ నుండి ఇసుకని తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లకు, యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు.అధిక శబ్దంతో సౌండ్ బాక్స్ లు పెట్టుకొని సెల్ ఫోన్లు మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన అనేక ప్రమాదాలు జరిగినట్లు తెలిపారు.అలాగే వెనక నుండి వచ్చే వాహనాలకు దారి ఇవ్వకపోవడం, వారి వాహన హారన్ సౌండ్ వినిపించకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నట్లు వారికి అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. దాదాపు 50 ట్రాక్టర్ల సౌండ్ బాక్స్ లను తొలగించినట్లు తెలిపారు. వాహనం నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామకోటి, మేకల రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యక్తిగతంగా దూషణలు చేస్తే ప్రజలు మెచ్చుకోరు



పెన్ పహాడ్,జూలై 15,మన సాక్షి:

వ్యక్తిగతంగా దూషణలు చేస్తే తెలంగాణ ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మెచ్చుకోరు అని అన్నారు. పెన్ పహాడ్ మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం మంగళవారం అనంతారం ఎక్స్ రోడ్ వద్ద పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తన కు ఉన్న ముఖ్యమంత్రి పదవికి చెడ్డ పేరు వచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు వీరితోపాటు మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నీవు ముఖ్యమంత్రి ఉండి ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డిని వ్యక్తిగతంగా దూషణలు చేస్తున్నారని ఇటువంటి పదజాలం వాడడం తప్పని గుంటకండ జగదీశ్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడు నీతి నిజాయితీ వ్యక్తి మీద నీవు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నావు... కాలేశ్వరం లో నీళ్లు ఉన్నాయి నీళ్లు ఎందుకు ఇవ్వట్లేదు అని ప్రశ్నించినందుకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారు అని అన్నారు. గత 10 సంవత్సరాల పరిపాలనలో కేసీఆర్ ఆరు లక్షల 50 వేల రేషన్ కార్డులు ఇచ్చారని ఇది గుర్తుంచుకోవాలని అన్నారు.కార్యక్రమంలో మండల నాయకులు పొదిలి నాగార్జున, దంతాల వెంకన్న, నెమ్మది నగేష్, బాద ధర్మయ్య, దాసరి శ్రీను, దాచేపల్లి సుధాకర్, చిట్టెపు నారాయణరెడ్డి, మేకల విజయ్, మల్లెపల్లి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# శతాబ్ది స్వతంత్ర సమరయోధుడు మృతి..!



పెన్ పహాడ్,జూలై 15,మన సాక్షి:

మండల పరిధిలో మహ్మదాపురం లో శతాబ్ది వృద్ధుడు,స్వతంత్ర సమరయోధుడు, మాజీ పోలీస్ పటేల్, పట్వారి, గుండు నరసయ్య శతాబ్ది వృద్ధుడు 100 సంవత్సరాల నిండుకొని సోమవారం రాత్రి మరణించినాడు గుండు నరసయ్య మృత దేహం పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ రావు , భూక్య సందీప్ రాథోడ్, కిన్నెర ఉప్పలయ్య, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు లాలు,. జయంతి లాల్, మామిడి కర్ణాకర్ ,కర్నాటి సైదులు గౌడ్ శ్రద్ధాంజలి ఘటించిన వారిలో ఉన్నారు.

# విద్యార్థిని మరణం పై సమగ్ర విచారణ చేపట్టాలి

నడిగూడెం,జులై 15, మన సాక్షి:



నడిగూడెం కస్తూరిబా గాంధీ పాఠశాలలో సోమవారం అర్ధరాత్రి పదవ తరగతి చదువుతున్న తనుషా మహాలక్ష్మి ఆత్మహత్యపై సమగ్ర విచారణ చేపట్టాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్ళపెల్లి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విద్యార్థిని మృతదేహాన్ని పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థిని మృతి పై పలు అనుమానాలు ఉన్నాయని, ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని విచారణ చేపట్టి, ఆత్మహత్యకు గల కారణాలను రాబట్టాలని కోరారు. వారితోపాటు మండల మాల మహానాడు అధ్యక్షుడు కొమ్ము రమేష్,మాల మహానాడు మండల మహిళా అధ్యక్షురాలు నొసిన లావణ్య, మండల ప్రధాన కార్యదర్శి బోరుగడ్డ థామస్, మాల మహానాడు సీనియర్ నాయకులు గాజుల పున్నమ్మ, పసుపులేటి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు ?.

# ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



సూర్యాపేట,జులై 15,మన సాక్షి:

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఊసరవెల్లిలా పార్టీలు మార్చే సీఎం రేవంత్ రెడ్డి మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ని విమర్శించడం తగదు అన్నారు. ఓటుకు నోటు కేసులో గోడలు దూకిన సీఎం రేవంత్ రెడ్డి జగదీష్ రెడ్డి పై మాట్లాడటం సిగ్గుచేటన్నారు. 14 ఏళ్లు తెలంగాణ ఉద్యమం జగదీశ్ రెడ్డి చేసిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం చెబుతుంది అని పేర్కొన్నారు. కాళేశ్వరం జలాలను అందించి రైతులను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బొడ్డు దుర్గయ్య, దగ్గుబాటి వెంకన్న, రజిత, తొమ్మిదో వార్డు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్లమ్మ బోనాలు



అందోలు,జూలై 15,మన సాక్షి:

అందోలు మండలంలోని కన్ సాన్ పల్లి గ్రామంలో మంగళవారం ఆషాఢమాస బోనాల వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం గ్రామంలోని గ్రామదేవతలకు మహిళలు నైవేద్యలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గౌడ కులస్తులు ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. బోనాలతో యువతులు, మహిళలు గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరారు. మేళతాళాలు, డప్పు నృత్యాలు మధ్య పోతురాజుల విన్యాసాలు, శివశక్తుల పూనకాలతో మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో గ్రామంలో తిరిగి అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ బోనాల పండుగ నిర్వహిస్తామన్నారు.

# క్షయ వ్యాధి పై అవగాహన



అర్వపల్లి,జూలై 15,మన సాక్షి:

గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు క్షయ వ్యాధిపై పూర్తి అవగాహన కల్పించి ఆ జబ్బును మన దేశంలోనే లేకుండా చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అర్వపల్లి మండల వైద్య శాఖ అధికారి డాక్టర్ భూక్య నగేష్ నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పడమటి తండాలో గిరిజనులకు క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. టీబీ వ్యాధి ఉన్నట్లు అనుమానం వస్తే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ఉచితంగా చేసే పరీక్షలు చేసుకోవాలని అన్నారు.తండాలో పదిమందికి పరీక్ష నిర్వహించిన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ కుంభం వీరయ్య గౌడ్ ల్యాబ్ టెక్నీషియన్ చుక్కయ్య, గౌతమి, హెల్త్ అసిస్టెంట్ నాగరాణి శ్వేత ఆశా కార్యకర్త శాంతి పాల్గొన్నారు.

# ఉచితంగా టీకాలు పంపిణీ చేయాలి

అర్వపల్లి,జూలై 15,మన సాక్షి:

వర్షాకాలం ప్రారంభం కావడంతో గొర్రెలకు మేకలకు అనేక రకాలైన వ్యాధులు సక్రమిస్తాయని వాటి నివారణకు ప్రభుత్వం ఉచితంగా టీకాలు పంపిణీ చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల జిల్లా కార్యదర్శి వజ్జా వినయ్ యాదవ్ అన్నారు.గొర్రెలకు మేకలకు వ్యాధి నిరోధక టీకా ఆయన బ్లూ టాగ్ వ్యాక్సిన్ ప్రభుత్వం ఎప్పుడు కూడా ఉచితంగా పంపిణీ చేస్తుందని అన్నారు.ఈ సీజన్లో గొర్రెల కాపరుల దగ్గర కొంతమంది వైద్యులు డబ్బులు తీసుకొని టీకాలు వేస్తున్నట్లు ఆరోపించారు. సూర్యాపేట జిల్లా పరిధిలో అనేక మంది పశువైద్యులు 600 రూపాయల నుండి 1000 రూపాయలు తీసుకొని వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నట్లు తెలిపారు.గొర్రెల కాపరులు డాక్టర్లని ప్రశ్నించగా మన రాష్ట్రంలో మందులు సరఫరాలేదని పక్క రాష్ట్రం నుండి బ్లాకులో తెప్పిస్తున్నట్లు తెలిపారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా గొర్రెల మేకల కాపరుల కు ఉచితంగా వ్యాక్సిన్ పంపిణీ చేయాలని అన్నారు. సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా మూడోసారి నెల్లికంటి సత్యం..!

నల్లగొండ ,జూలై 15,మన సాక్షి:

సోమవారం దేవరకొండలో జరిగిన జిల్లా 23వ మహా మహాసభలో నెల్లికంటి సత్యం మూడవసారి ఏకగ్రీవంగా జిల్లా కార్యదర్శిగా ఎన్నిక అయ్యారు.సహాయ కార్యదర్శిలుగా పల్లా దేవేందర్ రెడ్డి, ఎల్ శ్రవణ్ కుమార్ నియామకమయ్యారు. నూతన కార్యదర్శులకు పలువురు సిపిఐ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# డాక్టరేట్ పొందిన అమరేందర్ రెడ్డికి ఘన సన్మానం

నలగొండ ,జూలై 15,మన సాక్షి:




బెర్లింగ్ టన్ యూనివర్సిటీ నుండి సోషల్ వర్క్ లో డాక్టర్ పొందిన రెడ్ క్రాస్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది గోలి అమరేందర్ రెడ్డిని మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా గోలి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి సోషల్ సర్వీస్ లో తన వంతు పాత్ర నిర్వహిస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించానాని వాటిలో లైన్స్ క్లబ్ రెడ్ క్రాస్ సొసైటీ దాంతోపాటు తెలంగాణ ఉద్యమంలో తనవంతు పాత్ర నిర్వహించాన ని తెలిపారు. తాను సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చి నిబద్ధతతో క్రమశిక్షణతో న్యాయవ్యవస్థలో రాణించుకుంటూనే వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వచ్చాన ని తన సేవలను గుర్తించి బె ర్లింగ్ టన్ యూనివర్సిటీ తనకు డాక్టర్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మరింత సమాజ సేవకు అంకితమవుతానన్నారు. తన ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవకే తన జీవితం అంకితం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి జనరల్ సెక్రటరీ మంద నగేష్ సీనియర్ నాయకులు మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి రఘుపతి కాంచనపల్లి జవహర్లాల్ గుండే వెంకటేశ్వర్లు కె వి ప్రసాద్ అనంత శంకర్ జి వెంకటరమణారెడ్డి జెణిగల రాములు పి శేఖర్ నామ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మెుద్దు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అందని ఇందిరమ్మ ఇళ్లు..!



**మంగపేట, జూలై 15,మన సాక్షి:**

మంగపేట మండలం, కమలాపురం గ్రామ పంచాయతీ, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు రాలేదు అనె ఆరోపణలు నిజమే అనేలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నైతృత్యంలో ప్రజా ప్రభుత్వం సూచించిన విధంగా మండల అధికారులు సర్వే నిర్వహించి అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక చేయాలి. మండల అధికారులు నిబంధనలు పాటించి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా ఖచ్చితమైన లబ్ధిదారుని మేలు జరిగే విధంగా లబ్ధిదారులు ఎంపిక చేయాల్సి ఉండగా అలా జరగకపోవడంతో కమలాపురం అంబేద్కర్ కాలనీలోని, కదరు సమ్మక్క, వీరిది పుట్టుకతోనే వికలాంగులు సమ్మక్క, రాధాకృష్ణ, పెన్షన్స్ డబ్బులతో బతికేళ్ల తీస్తున్నాడు. పూరిగుడిశా టాప్ పై టర్బాల్ వేసుకుని చుట్టూ బరకాలు కప్పి పాములు, కప్పలు తేళ్లతో, సాహసం చేస్తున్నారు. అయినా అధికారులు ఇతనికి ఇల్లు మంజూరు చేయాలనే సోయి రాలేదు ఇదే అంబేద్కర్ కాలనీకి చెందిన, నైనారపు విరమ్మ, వీరిది చాలా బీద కుటుంబం వీరమ్మ కి నలుగురు ఆడపిల్లలు, దయచేసి, ఇల్లు ఇచ్చేలా మంత్రి సీతక్కని కోరారు. ఇదే కాలనీకి చెందిన యాసం రమణ, ఒంటరి మహిళ నివసిస్తున్న. పెంకటిల్లు మీద గతంలో చింత చెట్టు ఇంటి మీద పడడంతో పూర్తిగా ఇల్లు దృశ్యం అయింది. అంతేకాక కోతుల బెడద

ఎక్కువ ఉండటంతో ఎప్పుడు 30, సంవత్సరాల క్రితం కట్టినది మట్టి గోడలు శిథిలావస్థకు చేరి ఇల్లు ఇంటి మొగరాలు భూమి లోపల దిగబడి పందికొక్కుల తోడి పాముల సాహసం చేస్తున్న బాధితురాలు కూడా ఇల్లు మంజూరు కాకపోవడం నిజమైన లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మా బ్రతుకులు మారడం లేదని దళిత మహిళలు మన సాక్షి దినపత్రికకు మీడియా ద్వారా తెలిపారు.

# పాత్రికేయులపై దాడులు చేస్తే సహించం..!

**ఆమనగల్లు,జులై 15,మన సాక్షి:**

ప్రస్తుతం రాష్ట్రంలో పాత్రికేయలపై కొంతమంది దాడులు చేస్తున్నారని వారిని సహించేది లేదని టిడబ్ల్యూజేఎఫ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆమనగల్లు బ్లాక్ అద్యక్షులు దరువుల శంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత రంగారెడ్డి జిల్లా షాద్నగర్ వార్త దిన పత్రిక ఇంచార్జ్ కాజా పాషా వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నిజాన్ని నిర్భయంగా రాసే పాత్రికేయలపై కొంతమంది కావాలనే దాడులు చేస్తున్నారని వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఏలాంటి వేతనాలు లేకుండా సమాజం హితం కొరకు పనిచేస్తున్న పాత్రికేయలపైనే దాడులు చేయడం అవివేక మని భవిష్యత్తులో పాత్రికేయలపై ఎలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# చేపల వివాదానికి తెర..!



**అందోలు, జూలై 15, మన సాక్షి:**

కన్సాన్పల్లి%-%పెద్దాపూర్ గ్రామాల సరిహద్దులో విస్తరించి ఉన్న పెద్ద చెరువులో కన్సాన్పల్లి గ్రామంలోని మత్స్యకారులకు సభ్యత్వం కోసం గత 30 ఏళ్లుగా పోరాడుతున్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం కన్సాన్పల్లి గ్రామానికి చెందిన మత్స్యకారుల సంఘానికి చెందిన 33 మంది సభ్యులకు పెద్దాపూర్లో చేపలు పట్టేందుకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు రెండు రోజుల క్రితం కన్సాన్పల్లి మత్స్యసహకార సంఘానికి జిల్లా మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు జి.నర్సింలు ఉత్తర్వు కాపీనీ అందజేసారు. దీంతో గ్రామంలోని మత్స్యకారుల కుటుంబాల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామంలో స్వీట్లు పంచుకున్నారు. మత్స్యకారులు జిల్లా అధ్యక్షుడు నర్సింలును, సంఘ పెద్దలను శాలువాలతో సత్కరించారు. పెద్దాపూర్ పెద్ద చెరువులో సభ్యత్వం కోసం గతంలో రెండు గ్రామాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనేది. కోర్టు కేసులు కూడా నమోదయ్యాయి. ఎట్టకేలకు కన్సాన్పల్లి గ్రామస్తులకు పెద్దచెరువులో సభ్యత్వం లభించడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఈ విషయమై చర్చనీయాంశమైంది. కన్సాన్పల్లి గ్రామ మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు ఈశ్వరయ్య, పూర్వ అద్యక్షులు అంజయ్య, రమేశ్, కృష్ణ, దుర్గయ్య, సత్తయ్య, ఈశ్వర్, వెంకయ్య, సంగమేశ్, సభ్యులు మహిపాల్, మల్లేశం, మాణిక్యం, చంద్రయ్య, ప్రవీణ్, నర్సింలు, అంతయ్య, సదానందం, మాణయ్య, కిష్టయ్యతో పాటు పలువురు సంబరాల్లో పాల్గొన్నారు.

# బసవతారక నగర్ బస్తి వాసులకు ఇళ్లను నిర్మించి ఇవ్వాలి



**శేరిలింగంపల్లి,జులై 15,మన సాక్షి:**

పేదల నివాసాల స్థలాల్లోనే బసవతారక నగర్ బస్తి వాసులకు ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని అఖిల భారత ప్రజాతంత్ర సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు.శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డి పరిధిలోని బసవతారక నగర్ బస్తి వాసులు ఏర్పాటు చేసిన దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద ప్రజలు నివసిస్తున్న ప్రజలకు కావలసిన నివాస స్థలాన్ని ఇక్కడే ఇచ్చి వారికి ఇండ్లు కట్టుకునేందుకు ప్రభుత్వం సాయం చేయాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో అనునిత్యం

పేదల పక్షాన పోరాటం నిర్వహిస్తూనే ఉన్నామని గుర్తు చేశారు. పేదల పక్షాన అనునిత్యం పోరాటం చేసే ఎర్రజెండాను ప్రజల వద్దకు మరింత ముందుకు తీసుకెళ్తామని వారు తెలిపారు. బసవతారక నగర్ ప్రజలపై కొంతమంది పాలకపక్ష నాయకులు ప్రతిపక్ష నాయకులు వారిపై కపట ప్రేమ కురిపిస్తూ వారి ఇంటి స్థలాన్ని కాజేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఏ పార్టీ ఎవరి పక్షాన పోరాడుతారో గుర్తుంచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ వామపక్ష సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పీఎం సురక్ష బీమాను సద్వినియోగం చేసుకోవాలి

**ఆమనగల్లు,జులై 15,మన సాక్షి:**



సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనను ప్రజలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి పేర్కొన్నారు.ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ సెక్యూ రిటీ స్కీమ్స్ ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన ప్రజలకు ఎంతోమేలు చేకూరుతుం దన్నారు.సంవ త్సరానికి రూ.20 చెల్లించి ఏడాదికి రెండు లక్షల ప్రమాద బీమా పొందడానికి అవకాశం వుందన్నా రు.18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరకు అర్హులు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన 436 సంవత్సరానికి రూ. 436 చెల్లించి రెండు లక్షల జీవిత బీమా పొందవచ్చని తెలిపారు. 18 నుండి 50 సంవత్సరాల వారు అర్హులు ఫిషింగ్ కాల్స్ ద్వారా సేవింగ్ కాల్స్ ద్వారా ఆన్లైన్ ద్వారా జరిగే ఫ్రాడ్స్ పై అవగాహన కల్పిస్తున్నమన్నారు.

బ్యాంకు నుంచి ఎలాంటి ఓటీపీలు సివివి నెంబర్లు అడిగే అవకాశం ఉండదని సూచించారు. ఎలాంటి ఫోన్ కాల్స్ వచ్చిన వెంటనే 1930 కి కాల్ చేసి తెలపాలని కోరారు.

# కర్నాల వీధిలో ఊరేగిన దుర్గలమ్మ

**రామసముద్రం,జులై 15,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా మండల కేంద్రంలోని బిసి కాలనీలో వెలిసిన దుర్గలమ్మను కర్నాల వీధిలో దుర్గలమ్మ వారిని యువకులు మోసి మొక్కలు చెల్లించుకున్నారు .అమ్మ వారి ఉత్సవ విగ్రహానికి బెంగళూరు నుండి ప్రత్యేకంగా పుష్పలు తెప్పించి పుష్ప పల్లకిని అలంకరణ చేసారు. పురవీదుల్లో అమ్మవారికి పసుపు నీళ్లు చల్లి మంగళ హారతులు పట్టి కొబ్బరి కాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు. భక్తులకు దర్శనబాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.కర్నాల వీధి పెద్దలు, ప్రజలు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి పాడిపంటలు బాగాపండి రైతులు, ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ప్రజల పై అమ్మవారి ఆశీస్సులు ఏళ్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# ఎడ్యుకేషనల్, హెల్త్ కేర్ హబ్ గా అందోల్ అభివృద్ధి

### రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**అందోలు,జూలై 15,మన సాక్షి:**



ఎడ్యుకేషనల్, హెల్త్ కేర్ హబ్ గా అందోల్ ను మార్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయనిరాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. మంగళవారం అందోల్ నియోజక వర్గ పర్యటనలో భాగంగా కేజీబీవీ స్కూల్ ను పరిశీలించారు . సిఎస్ఆర్ నిధులతో ఆధునికంగా నిర్మించిన డిజిటల్ క్లాస్ రూమ్స్. కంప్యూటర్ ల్యాబ్ , కిచెన్ , విద్యార్థులకు అందిస్తున్న మెనూ ను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు, వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. అందోల్ జోగిపేట నియోజక వర్గం లో అన్ని పాఠశాల లలో మౌలిక వసతులను సమకూర్చుతున్నామన్నారు. ఆందోల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్, హెల్ care హబ్ గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అనంతరం అందోల్ నియోజక వర్గం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీ నిర్మాణ పనులను పరిశీలించారు . నర్సింగ్ కాలేజీ నిర్మాణ పనులను , కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులను ఆదేశించారు. వీటితో పాటు మహిళా పాలిటెక్నిక్ కాలేజీ నీ పరిశీలించారు . నాందేడ్ జాతీయ రహదారి ఫ్లైఓవర్ నుండి అందోల్ , జోగిపేట పట్టణానికి నాలుగు వరసల రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. రహదారి నిర్మాణం శరవేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

# ఆయిల్ పామ్ సాగుకు దరఖాస్తు చేసుకోవాలి

**తిరుమలగిరి,జులై 15,మన సాక్షి:**



నమ్మకమైన నీటి వసతి ఉండి ఆయిల్ పామ్ సాగు చేయాలనుకునే రైతులు దరఖాస్తు చేసుకోవాలని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ జూనియర్ మేనేజర్ వి.శశి కుమార్ కోరారు. మంగళవారం మండలంలోని మాలిపురం గ్రామంలో సాగు అవుతున్న ఆయిల్ పామ్ తోటలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్ ఎం ఈ ఓ - ఓ పి పథకం ను 2019-20 నుండి ఈ పథకం ద్వారా ఆయిల్ పామ్ సాగు ను ప్రోత్స హించేందుకు రైతులకు రాయితి లు అందిస్తున్నారని 2025-26 ఆర్థిక సంవత్సరం తొ పథకం కాలం పూర్తి అవుకాశం ఉందన్నారు. ఆయిల్ పామ్ సాగు చేయాలనుకునే రైతులు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పథకంలో భాగంగా ఉద్యాన శాఖ ద్వారా రైతులకు మొక్కలు, డ్రిప్ కు సబ్సిడీ, తోట యాజమాన్యం, అంతర పంటల సాగుకు ఎకరానికి 4200 చొప్పున నాలుగు సంవత్సరాలకు 16800 రైతుల అకౌంట్ లో జామచేస్తున్నారని చెప్పారు. ఒక ఎకరానికి రైతు కు 50918 రూపాయల రాయితి అందజేస్తామని రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, నాగరాజు, రైతు ఏడుదొడ్ల మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

# ఆయిల్ ఫామ్ మొక్కలతో అధిక ఆదాయం పొందాలి



**చింతపల్లి,జూలై 15,మన సాక్షి:**

నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని పతంజలి ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ బొల్లంపల్లి శేఖర్ ఆయిల్ పామ్ రైతు అవగాహన కార్యక్రమంలో పాల్గొని పేర్కొన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని మదనాపురం గ్రామంలో ఆయిల్ పామ్ రైతుల కు అవగాహన కార్యక్రమం నిర్వయించినారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా లో సుమారు పది వేల

ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ తోటలు సాగు అవుతున్నాయని చెప్పారు.ఈ ప్రాంతంలోని రైతు లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు అందించే రాయితిలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ పామ్ తోటలను సాగుచేసి అధిక ఆదాయం పొందాలని కోరారు. ఆయిల్ పామ్ పంటకు కూలీ ఖర్చులు తక్కువ, కోతుల, దొంగల బెడదలేద ఉండదని అన్నారు. ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయుంచిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయస్తారని దళారుల ప్రమేయం ఉండదు. అన్నారు. ప్రభుత్వం అందించే రాయితిలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి నెల నెల ఆదాయం పొందాలని సూచించారు. కార్యక్రమంలో , వ్యవసాయ అగ్రికల్చర్ ఏఈఓ మాజీ సర్పంచ్ లు రైతులు నిరంజన్, వెంకటేష్, జంగయ్య,ఆంజనేలు పతంజలి కంపెనీ క్షేత్ర సహాయకులు కృష్ణయ్య రైతులు తదితరులు పాలుగోన్నారు.



# సూర్యాపేటలో అద్భుతమైన పార్కు నిర్మాణం..!

**- టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

**సూర్యాపేట,జులై 15,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లా కేంద్రం మినీ ట్యాంక్ బండ్ వద్ద అద్భుతమైన పార్కును నిర్మిస్తున్నట్లు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద హైదరాబాదుకు చెందిన ఆర్కిటెక్చర్ తో కలిసి స్థలం పరిశీలించి మాట్లాడారు. 10 కోట్ల రూపాయలతో టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ కు మరింత అందాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అంతేకాకుండా జిల్లా కేంద్రంలో పట్టణాన్ని మరింత అందాన్ని మెరుగుపరిచేందుకు నాలుగు నుండి ఐదు ప్రాంతాల్లో ఆకర్షణీయమైన పెయింటింగ్స్ తో కూడిన సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పిల్లల కోసం ఆట స్థలాలు విద్యార్థులు చదివే చోటున బెంచులను, సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు వెలుగు ఎంకన్న ధరావత్ వెంకన్న తండు శ్రీనివాస్, వీరమల్లు ఫరూక్ ఆర్కెట్టక్చర్ సోమయ్య ప్రభాకర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలి




**సూర్యాపేట,జులై 15,మన సాక్షి:**

నడిగూడెం మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని నిమ్మ తనుశ మహాలక్ష్మి మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలని పి.డి.ఎస్.యు, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మృతదేహం ఉన్న తో స్థానిక ఏరియా హాస్పిటల్ నందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరు సింహాద్రి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, లు మాట్లాడుతూ, విద్యాసంస్థల్లో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్న అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ఎంతో చురుకుగా ఉంటూ బాగా చదివే విద్యార్థిని తనిషా మృతి పట్ల అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. చనిపోవటానికి ముందు రోజే పేరెంట్స్ తో సంతోషంగా గడిపిన తనిషా ఆకస్మికంగా ఉరితాడుకు వేలాడటం తల్లిదండ్రులకు అనుమానాలు రేకెత్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, దూదిపాల ప్రవీణ్,ఎస్ఎఫ్ఐ నాయకులు యాతకుల ప్రవీణ్, పులుసు శ్రవణ్ కుమార్, శివ, గణేష్, తదితరులు పాల్గొన్నారు

# సీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యులు

**గోదావరిఖని,జూలై 15, మన సాక్షి:**



నాలుగు దశాబ్దాలపాటు సిపిఐ మావోయిస్టులో పని చేసిన సీనియర్ మావోయిస్టు నాయకులు ఆత్రం లచ్చన్న,చౌదరి అంకుభాయిలు రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో లొంగిపోయారు. వారికి రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా 25 లక్షల రివార్డు అందచేశారు . ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఆత్రం లచ్చన్న అలియాస్ గోపన్న 1993లో సిపిఎం మావోయిస్టు పార్టీ గల సభ్యునిగా చేరి చెన్నూరు దళంలో పనిచేశాడు. 2002లో పదోన్నతి పొంది సిర్పూర్ దళానికి బదిలీ అయ్యాడు. ఆయనపై తెలంగాణలోని వివిధ జిల్లాల 35 కేసులు నమోదైనట్టు తెలిపారు. చౌదరి అంకు బాయ్ అలియాస్ సంతక్క అలియాస్ లక్ష్మి పై 14 కేసులు నమోదు అయినట్టు తెలిపారు. 1988లో సిపిఐ ఎంఎల్ పిడబ్ల్యూ దళసభ్యురాలిగా చేరి సిర్పూర్ దళంలో పనిచేస్తుంది. సిర్పూర్ దళం డిప్యూటీ కమాండర్ గా పనిచేస్తున్న ఆత్రంలచ్చనని వివాహం చేసుకుంది.

**మీ ఊరికి రండి..మావోయిస్టులకు పోలీస్ వారి ఆహ్వానం:**

అజ్ఞాతములో ఉన్న మావోయిస్టులను జన జీవన స్రవంతి లోకి రావాలిసినదిగా కోరారు..తెలంగాణ మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావాలని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.అజ్ఞాత మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి వచ్చినట్లయితే, తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు ఇచ్చే పునరావాస పథకాలు, ఇతర సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. లొంగిపోయిన సభ్యులకు జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని ప్రతిఫలాలను అందజేయడానికి రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

**ప్రజా సంఘాల ముసుగులో దందాలు:**

కొంతమంది వ్యక్తులు ప్రజా సంఘాల ముసుగులో శాంతి భద్రతలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరిస్తున్నారని, అలాంటి వారిపై పోలీసు నిఘా కొనసాగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు,జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, కోటపల్లి ఎస్సై రాజేందర్, నీల్వాయి ఎస్సై శ్యాం పటేల్, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికల ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ సస్పెండ్..!

**నల్లగొండ ,జులై 15,మన సాక్షి:**

విదుల పట్ల నిర్లక్ష్యం వహించడమే కాకుండా, వంట చేసే నాలుగవ తరగతి ఉద్యోగులకు నాణ్యమైన భోజనం తయారీ పట్ల సరైన సూచనలు ఇవ్వకపోవడం వల్ల దేవరకొండ మండలం, కమలాపూర్ (ముదిగొండ )గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన 32 మంది విద్యార్థినిలు ఈనెల 14న అనారోగ్యానికి కారణమైన కమలాపూర్( ముదిగొండ) గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ (పూర్తి అదనపు బాధ్యతలు ) ఏ .వేదాద్రిని తక్షణమే విధులనుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె సస్పెన్షన్ ఉత్తర్వులను జారీ చేస్తూ... దేవరకొండ మండలం, కమలాపూర్ (ముదిగొండ) గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ విధులకు హాజరు కావడంలో నిర్లక్ష్యం వహించడమే కాకుండా, నాణ్యమైన భోజనం తయారు చేసే విషయంలో నాలుగో తరగతి ఉద్యోగులకు సరైన సూచనలు ఇవ్వకపోవడం పట్ల విద్యార్థినులు అస్వస్థతకు గురైనట్లు ఆధారాలను బట్టి నిర్ధారణకు రావడం జరిగిందని, అందువల్ల పాఠశాల హెడ్మాస్టర్ (పూర్తి అదన బాధ్యతలు) ఏ. వేదాద్రిని సి సి ఏ రూల్స్ ప్రకారం తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని, అంతేకాక క్రమశిక్షణ చర్యల ప్రక్రియ పూర్తయ్యేవరకు అమలులో ఉంటాయని వెల్లడించారు.

# గడువు దాటిన తినుబండారాలు విక్రయం..!

**ముదిగొండ, జులై 15,మన సాక్షి:**




ముదిగొండ మండల పరిధిలోని పెద్దమండవ గ్రామంలో బీసీ కాలనీలో ప్రైమరీ స్కూల్ సమీపంలో ఉన్న కిరాణా దుకాణాల్లో తినే పదార్థాలు వాటి గడువు దాటినా నిర్లక్ష్యంగా అమ్ముతునట్లు చుట్టుపక్కల ప్రజలు తెలియజేశారు. దాని ముగింపు సమయం సుమారు రెండు నెలలు పైగా గడువు దాటినా అలాగే నిర్లక్ష్యంగా కిరాణా దుకాణాల్లో అమ్ముతున్న కిరాణా యజమానులు. ఎక్కువగా పక్కనే పాఠశాల లలో చదువుకునే చిన్నపిల్లలు ప్రతీ రోజు కొనుగోలు చేసి తింటున్నట్లు , చిన్న పిల్లలకు తెలియక తిని, అనేక రకమైన అనారోగ్యాలకు గురవుతున్నారని పిల్లల తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు. ఇలాంటి కిరాణా దుకాణాల్లో ఇప్పటికైనా ఆహార పదార్థాలకు సంబంధించిన అధికారులకు తెలియజేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి



**శాలిగౌరారం,జూలై 15,మన సాక్షి:**

గర్భిణీ స్త్రీలు నిత్యం పౌష్టికహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని శాలిగౌరారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సూర్య శిల్ప అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలిగౌరారం లయన్స్ క్లబ్ కోశాధికారి గుండు పరమేష్ పుట్టిన రోజు సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సూర్య శిల్ప మాట్లాడుతూ గర్భిణీలు నెల నెల పరీక్షలు చేయించుకొని వైద్య సిబ్బంది సలహాలు సూచనలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమం లోసెకండ్ వైద్యాధికారి శ్వేత, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు దునుక వెంకన్న, గ్యాట్ మెంబర్ రాపాక రాజు, కోశాధికారి గుండు పరమేష్, మెంబర్ వడ్లకొండ బిక్షం,బట్ట చిన సైదులు,పిహెచ్ ఎన్ రాములమ్మ, సూపర్ వైజర్లు మరియా,,హెల్త్ అసిస్టెంట్లు,ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు వివిధ గ్రామాల గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత జగదీష్ రెడ్డికి సీఎం క్షమాపణ చెప్పాలి



**సూర్యాపేట రూరల్,జూలై 15, మన సాక్షి:**

ఉమ్మడి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుంచిన మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి కి సీఎం క్షమాపణ చెప్పాలని సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ జీడీ బిక్షం లు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.గతంలో ముఖ్యమంత్రులు పర్యటనలు చేస్తే జిల్లా, నియోజకవర్గానికి నిధులు కేటాయించేవారని ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఇష్టానుసారంగా మాట్లాడటం కోసమే సభను నిర్వహించారన్నారు. సీఎం స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు సైతం యావగించుకునేలా జగదీష్ రెడ్డి ఎత్తు పొడవు గురించి మాట్లాడి సీఎం పరువు తీసుకున్నాడన్నారు. కెసిఆర్ నాయకత్వంలో జగదీష్ రెడ్డి కాళేశ్వరం నుండి గోదావరి జలాలను తరలించి ఉమ్మడి జిల్లా ను సస్యశ్యామలం చేశాడని గుర్తు చేశారు. ఎత్తు, పొడవు, లావు ఉన్న కాంగ్రెస్ నాయకులు జిల్లాకు చేసిందేమీ లేదన్నారు. అన్ని వర్గాల ప్రజల మద్దతుతో మూడుసార్లు జగదీష్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచే పరిస్థితి లేక రేవంత్ రెడ్డి జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేస్తున్నాడన్నారు. వాస్తవంగా సీఎం సభను అడ్డుకోవాలని జగదీశ్ రెడ్డి అనలేదని సీఎం స్థాయిలో రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పడం తగదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బేషరతు గా జగదీష్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ మామిడి కిరణ్ కుమార్, మాజీ సర్పంచ్ చింతలపాటి మధు, కాటసాని వెంకట్ రెడ్డి, లునావత్ అశోక్, అనంతుల వాసుదేవ రెడ్డి, మామిడి తిరుమలేష్, బుడిగ నవీన్, వాకుడోత్ సేవా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# వైశ్య రాజకీయ రణభేరిని సభను విజయవంతం చేయాలి

**నల్లగొండ,జులై 15,మన సాక్షి.**



ఆగస్టు మూడో తేదీన హైదరాబాద్లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించే వైశ్య రాజకీయ రణ బేరిసభను విజయవంతం చేయాలని వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ కాచం సత్యనారాయణ కోరారు. మంగళవారం జిల్లా ఆర్యవైశ్య సంఘం భవనంలో రణభేరి కి సంబంధించిన పోస్టర్ను ఆయన ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కాచం సత్యనారాయణ మాట్లాడుతూ వైశ్య రాజకీయాలను బేరి సభ వైశ్యుల ఆత్మగౌరవం కోసం వారి హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 3న తెలంగాణ జిల్లాలోని అన్ని మండలాల నుంచి వేలాదిగా ఆర్యవైశ్యులు తరలివచ్చి సభను విజయవంతం చేసి తమ సత్తా ఏంటో చూపించాలని కోరారు. వైశ్యరాజకీయ రణభేరి సభలో పాల్గొని తమ అభిప్రాయాలను వెలిబుచ్చాలని కోరారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యధర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిదిగా వైశ్యవికాస వేదిక చైర్మెన్ డా కాచం సత్యనారాయణ, గౌ సలహదారులు కోటగిరి దైవాధీనం, బుక్కా ఈశ్వరయ్య,జిల్లా మహిళ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్యలక్ష్మి, అదనపు ప్రధాన కార్యధర్శి నాళ్ళ వెంకటేశ్వర్లు, యామమురళి పట్టణ అధ్యక్షులు రేపాల బద్రాద్రిరాములు, ఓరుగంటిపరమేశ, నల్లగొండ శ్రీనివాస్, వీరెల్లి సతీష్, గుర్రం పూడ్ మండల అద్యక్షులు చాణిక్య,కనగల్ మండల అద్యక్షులు కొత్తమాసు ప్రభాకర్, ఉప్పల కోటయ్య బికుమల్ల రవిందర్, జానయ్య, కాసంశేకర్, సోమ చంద్రశేఖర్ కాసంశోభారాణి, తల్లం గిరి తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లు...స్థానిక ఎన్నికల సమరం !

బిసి రిజర్వేసన్లు, స్థానిక ఎన్నికల చుట్టూ ఇప్పుడు తెలంగాణ రాజకీయం కేంద్రీకృతం అయ్యింది. ఈ వ్యవహారంలో అధికార కాంగ్రెస్ రెండాకులు ఎక్కువే చదివింది. రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని కులగణన చేపట్టిన, బిసి రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ ప్రతిపాదించింది. బిసిల ఉద్యమాన్ని నెత్తికెత్తుకునే క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. ఎందుకంటే పదేళ్ల అధికారంలో ఉండగా ఏనాడు కనిపించని నిఆదం కాంగ్రెస్ రాగానే అందుకుంటే ఫలితం ఇవ్వలేదు. ఇది కేవలం రాజకీయ ఎత్తుగడగా ప్రజలకుకూడా అర్థం అయ్యింది. మొత్తంగా ఇప్పుడు బిసి రిజర్వేషన్ల పేటెంట్ కాంగ్రెస దక్కించుకుంది. దీనిని ప్రధాన ఎజెండగా చేసుకుని అడుగులు వేస్తోంది. విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతోంది. అయితే స్థానిక ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. సెప్టెంబర్లోగా ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అటు రిజర్వేషన్ల అమలు లో వేగం పెంచింది. ఇటీవలే కేబినేట్లో ఆర్డనెన్స్ తెచ్చేందుకు ఆమోదించింది. కొత్తగా రేషన్ కార్డులు జారీ ప్రక్రియను వేగం చేసింది. అలాగే సన్నబియ్యం, రైతుభరోసా వంటి కార్యక్రమాలు చేసింది. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానం చేయడంతో అందరి దృష్టి స్థానిక సంస్థలపై పడింది. పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి సంవత్సరన్నరపైగా కావడం, పరిషత్ల గడువు ముగిసి సంవత్సరం పూర్తవుతుండటంతో ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే సందేహాలు అందరిలో నెలకొన్నాయి. ప్రస్తుతం స్థానిక సంస్థలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉండి, నిధులు రాక అభివృద్ధి కుంటుపడింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగానే రిజర్వేషన్లు 50 శాతానికి లోబడి ఉండాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఆలస్యమవుతూ వచ్చింది. అయితే తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇస్తుండటం తో ఇప్పుడు అదే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం అవలంబించాలని భావిస్తోంది. ప్రస్తుతం అందుకు సంబంధించిన విధివిధానాలు ఖరారవుతున్నట్లు తెలుస్తుండగా, రేపో.. మాపో ఆర్డినెన్స్ వచ్చే అవకాశం ఉంది. హైకోర్టు ఇప్పటికే ఎన్నికలను పూర్తి చేయడానికి మూడు నెలల గడువు ఇవ్వగా.. ఆ లోపే పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ప్రస్తుతానికి పంచాయతీలకంటే ముందు పరిషత్ ఎన్నికలే నిర్వహిస్తారనే సంకేతాలు వెలువడుతున్నాయి. మరి రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఇప్పటికే ఓటర్ జాబితా సిద్ధం కాగా.. కావాల్సిన బ్యాలెట్ బాక్సులు, సామగ్రి, ప్రింటింగ్ కూడా అధికారులు పూర్తిచేసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అప్పుడు బీఆర్ఎస్ అధికారంలో ఉండగా.. మెజారిటీ స్థానాలను ఆ పార్టీనే దక్కించుకుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్ల విషయంలో తన నిబద్ధతను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదని అధికార కాంగ్రెస్ ఇప్పటికే ఎదురుదాడి ప్రారంభించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంత కాలం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేశామని అంటున్నారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎవరైనా కోర్టుకు వెళ్తే.. వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్దండులైన న్యాయవాదులను నియమిస్తామని సిఎం రేవంత్ ఇప్పటికే ప్రకటించారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్లని, పెట్టించిన వాళ్లని సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించాలని బీసీ నేతలకు పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపైన కాంగ్రెస్ ఎంపీలతోపాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని, అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలైతేనే నిజమైన విజయమని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన ఎజెండా కావాలని ఆకాంక్షించారు. అంటే మొత్తంగా మెజార్టీ ప్రజలను తమ బుట్టలో వేసుకోవడానికి కాంగ్రెస్ ఎత్తుగడలు వేసిందనే చెప్పాలి. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని సీఎం రేవంత్ రెడ్డి సహా పార్టీ నేతలు విమర్శించారు. బీసీ బిల్లులను 9వ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఆర్. కృష్ణయ్య ఈ రిజర్వేషన్లను సాధించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాని మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉండి ఉంటే.. 48 గంటల్లో తాను రిజర్వేషన్ల ను సాధించుకువచ్చేవారమని అంటున్నారు. రిజర్వేషన్ల అంశంపై మోదీని తెలంగాణకు చెందిన బీజేపీ కేంద్ర మంత్రులు ప్రశ్నించాలని, బీజేపీ నాయకులు తమ నిబద్ధతను చాటుకోవాలని సవాళు విసురు తున్నారు. ఓ రకంగా బిజెపిని ఇరుకున పెట్టాలన్న ఎత్తుగడతో ఇదంతా చేస్తున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని పంచాయతీరాజ్ చట్టం చేసిందని కూడా బిఆర్ఎస్ను టార్గెట్ చేస్తున్నారు. కవిత ఆనాడు ఎందుకు ఉద్యమించలేదని నిలదీస్తున్నారు. ఆ చట్టంలో పేర్కొన్న 50 శాతం నిబంధనను సవరిస్తూ తాము ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తున్నామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది తామేనని అంటున్నారు. వంద ఏండ్ల బీసీల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని, బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమమని అభివర్ణించారు. ఆనాడు దళితులు, వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారని గుర్తు చేశారు. కులగణన పైన ఎన్నో అవాంతరాలు వచ్చినా వాటిని అధిగమించామని, ఏడాది లో పూర్తి పారదర్శకంగా, పక్కాగా కులగణన పూర్తి చేశామని ప్రకటించారు. ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించుకున్నామని, అసెంబ్లీతోపాటు అన్ని వర్గాలతో కులగణన పైన చర్చించి, అందరి అభిప్రాయాలను తీసుకున్నామని వివరించారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహించామని ప్రకటిచుకున్నారు. వ్యక్తులు స్వయంగా తమ వివరాలను డిక్లేర్ చేశారని, కులగణన డేటాను 100 శాతం డిజిటలైజేషన్ చేశామని వెల్లడించారు.

# కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

**ధర్మారం, జులై 15,మన సాక్షి:**



ధర్మారం అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బుల్లి స్వామి మాట్లాడుతూ ఆర్.బి.ఐ సృష్టికర్త,భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ను ముద్రించాలని భారత ప్రధాని నరేంద్ర మోడీకి ని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న రథయాత్ర జన్నారం మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జెరిపోతుల పరుశు రాం, జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి కి స్వాగతం తెలిపి అంబేద్కర్ పూలమాల వేసి ప్రసంగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జన్నారం మండల అంబేద్కర్ వాదులు బోర్లాకుంట ప్రభుదాస్, మామిడిపల్లి ఇందయ్య,దుమల్ల రమేష్,గూడెపు భూమన్న, అక్కవాత్తుల దేవయ్య,తాళ్లపల్లి రాజేశ్వర్,ప్రభుదాస్ కొండూకూరి, మంద రాజేష్,రాము,ముల్కాళ్ల సత్తన్న,కొండూకూరి రాజు ప్రశాంత్ ప్రవీణ్ మండల బహుజన వాదులు పాల్గొన్నారు. సిటిమల.భరత్ కుమార్ , జన్నారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**ఆమనగల్లు,జులై 15,మన సాక్షి:**

పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ మంగళవారము ఆమనగల్లు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సమస్యలు తెలుసుకోవడానికి సర్వే చేయడం జరిగింది.పాఠశాల విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ ఆమనగల్లు పట్టణ కేంద్రం లోని ఆమనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు లైబ్రరీ లేదని స్పోర్ట్స్ ఆడించడానికి పిఈటీ కూడా లేరని ఎంఈఓ డిఈఓ లు స్పందించి ఈ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఉన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఆంజనేయులు, రామ్,అనిల్,లు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు అధికారులు సిద్ధం

## ఖారరైన ఎంపిటిసి, జడ్పీటిసి స్థానాలు

## రిజర్వేషన్ల ప్రకటనతో రానున్న కదలిక

హైదరాబాద్:ఉమ్మడి జిల్లాలు కనుమరుగు కావడంతో కొత్తా జిల్లాల ఆధారంగా జడ్పి ఎన్నికలు జరుగనున్నాయి. పరిషత్ ఎన్నికలే ముందు వస్తాయని అంటున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఒక జిల్లా పరిషత్ స్థానం తగ్గిపోయింది. మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లాలోని గ్రామాలు, మండలాలు సమీప మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం కావడంతో 'స్థానిక' ఎన్నికల పక్రియ నుంచి ఈ జిల్లా లేనట్లుగానే అయ్యింది. రాష్ట్రంలో 2019 ఎన్నికల నాటికి 32 జిల్లా పరిషత్లు ఉండగా.. తాజాగా 31 జెడ్.పీ.లకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. 2019లో రాష్ట్రవ్యాప్తంగా 539 ఎంపీపీలు, జెడ్పీటీసీలకు ఎన్నికలు జరిగినా.. ప్రస్తుతం వాటి సంఖ్య 566 స్థానాలకు చేరింది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 33 స్థానాలు, అత్యల్పంగా ములుగు జిల్లాలో 10 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలున్నాయి. కాగా, ప్రభుత్వం నుంచి ఎప్పుడు ప్రకటన వచ్చినా.. స్థానిక ఎన్నికల నిర్వహణకు రెడీగా ఉన్నట్లు పంచాయితీరాజ్ అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు– చేస్తున్నట్లు తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో ఎంపీటీసీ స్థానాల లెక్క తేలింది. అంతకు ముందు 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 5,773కు తగ్గింది. గతం కంటే 44 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. 566 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 71 గ్రామ పంచాయతీలు జీహెచ్ఎంసీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కలవడంతో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, రంగారెడ్డి, మేడ్చల్– మల్కాజ్గిరి జిల్లాల్లోని పంచాయతీలు మున్సిపాలిటీలలో విలీనం కావడంతో దీని ప్రభావం ఎంపీటీసీ స్థానాలపై పడింది. పంచాయతీ రాజ్శాఖ డీనోటిఫైడ్ చేసిన తర్వాత ఎంపీటీ–సీ స్థానాలు తగ్గినట్లు– అధికారులు పేర్కొన్నారు. కాగా, తాజాగా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ రెండింటి పరిధిలో దాదాపు 18 గ్రామ పంచాయతీల వరకు ఉంటాయి. అవి పూర్తిస్థాయిలో మున్సిపాలిటీలలో కలిస్తే ఇప్పుడున్న ఎంపీటీసీల సంఖ్యలో స్వల్ప మార్పులు చోటు–చేసుకోనున్నాయి. దీంతో రాష్ట్రంలో మళ్లీ ఎంపీటీసీ స్థానాల సంఖ్య తగ్గే చాన్స్ ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ 18 పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ, మండల ప్రజా పరిషత్ డీలిమిటేషన్ కోసం షెడ్యూల్ జారీ చేయాల్సి ఉంటుంది. అప్పుడు పూర్తిస్థాయిలో ఎంపీటీసీ స్థానాలు ఖరారు కానున్నాయి. ఈ పంచాయతీలకు మున్సిపాలిటీలు నోటిఫై చేస్తూ గెజిట్ విడుదల చేయాలి. పంచాయతీ రాజ్ శాఖ వీటిని డీనోటిఫైడ్ చేయాలి. అయితే, ఈ పక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇరు శాఖల అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. ఇకపోతే రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు, వార్డుల లెక్క తేలింది. 2019లో 12,769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా.. వాటి సంఖ్య 12,759కి తగ్గింది. అయితే, ఇటీ–వల నల్గొండ జిల్లాలోని హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఒక పంచాయతీని డీనోటిఫైడ్ చేశారు. దీంతో పంచాయతీల సంఖ్యలో స్వల్ప మార్పులు జరిగాయి. సదరు గ్రామం పంచాయతీ రాజ్శాఖ పరిధిలోకి రానున్నది. పీఆర్ శాఖ ఈ పంచాయతీని నోటిఫై చేస్తే గ్రామ పంచాయతీల సంఖ్య 12,760కు చేరనున్నది. 2019లో గ్రామాల వార్డులు 1,13,136 ఉండగా.. పంచాయతీలు మున్సిపాలిటీ–లలో కలవడంతో వాటి సంఖ్య 1,12,500కు చేరింది.

# మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**ధర్మారం,జూలై 15,మన సాక్షి:**



జిల్లాలో బుధవారం జరిగే మంత్రుల పర్యటనకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో మహిళా శక్తి సంబరాలకు కోసం చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, బుధవారం పెద్దపల్లి లోని స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అధ్యక్షతన మహిళా శక్తి సంబరాలు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దుదిళ్ళ శ్రీధర్ బాబు, సీతక్కహాజరు కానున్నారని తెలిపారు. మహిళా సాధికారత కోసం బ్యాంకు లింకేజీ చెక్కులు వడ్డీ రాయితీ చెక్కులు, లోన్ బీమా, ప్రమాద బీమా చెక్కులను మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో పంపిణీ చేయనున్నారని, పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘ సభ్యులు అందరూ సకాలంలో హాజరై సభను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు ఉండాలని, మంత్రుల వాహనాలు వచ్చేందుకు ప్రత్యేకంగా మార్గం ఏర్పాటు చేయాలని అన్నారు.

సభలో ఉండే మహిళలకు అవసరమైన త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, ఎక్కడా ట్రాఫిక్ సమస్య రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. మహిళా శక్తి సంబరాల కార్యక్రమ సమయంలో సౌండ్ సిస్టం సమర్థవంతంగా పనిచేసే విధంగా చూడాలని అన్నారు. మంత్రులు చెక్కులు అందించే మహిళ సంఘాల, సభ్యులు స్టేజ్ వద్ద అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సభ నిర్వహణకు సంబంధించి అవసరమైన బ్యారికేట్లు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పోలీస్ కానిస్టేబుల్..!



**జగిత్యాల,జులై 15,మన సాక్షి:**

ఇటిక్యాల గ్రామానికి చెందిన అసం లక్ష్మణ్ వయస్సు: 52 ప్లేట్లెట్ల సంఖ్య 13,000 కి పడిపోవడంతో, అత్యవసరంగా ప్లేట్లెట్లు అవసరమైన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలిసిన వెంటనే, క్వార్టర్స్ లో పనిచేస్తున కానిస్టేబుల్ రాజ్ కుమార్ ముందుకొచ్చి మానవత్వాన్ని చాటుతూ ప్లేట్లెట్లు దానం చేశారు. అత్యవసర సమయంలో స్పందించడమే కాకుండా ప్లేట్లెట్స్ ను దానం చేసిన రాజ్ కుమార్ కు ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న వారి యొక్క కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇసుక ర్యాంపును అడ్డుకున్న రైతులు..!



**కోటగిరి, జులై 15,మన సాక్షి :**

పోతంగల్ మండలం సుంకిని ఇసుక క్వారీని నిలిపివేయాలని, రైతులు, గ్రామస్తులు మంగళవారం అడ్డుకున్నారు. ఇసుక తరలిస్తే రైతులు పంటలు పండించడానికి గ్రౌండ్ వాటర్ తగ్గుతుందని, ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులు రైతులు, ఇసుక తవ్వకాలకు వేస్తున్న ర్యాంపును, ఇసుక తరలించడానికి సిద్ధంగా ఉన్న మూడు టిప్పర్లు ఒక జెసిపిని నిలిపివేశారు. అక్కడికి చేరుకున్న తహసిల్దార్ గంగాధర్, అనుమతులు లేకుండా, తవ్వకాలు జరిపేందుకు, ప్రయత్నించిన, టిప్పర్లు, జెసిపిని, సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఏఎంసీ చైర్మన్ హన్మంత్, సర్వేయర్, పోశెట్టి, నయాబ్ తాసిల్దార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుప్పాల శంకర్, సుంకిని మాజీ సర్పంచ్ మాధవరావు పటేల్, షాజి పటేల్, హనుమంత్ రావు పటేల్, రాంబాబు, నాగ్ నాథ్, సుంకిని, రైతులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా..!

**జగిత్యాల,జూలై 15,మన సాక్షి:**



జర్నలిస్టుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో పట్టణంలోనే లిమ్రా గార్డెన్ లో ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూరం సంజీవ్,ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్ తో పాటు మెట్ పల్లి కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావును శాలువతో సన్మానించి,గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రావు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలానికి ప్రెస్ భవనం నిర్మాణం కొరకు, అర్హులైన పాత్రికేయులకు ఇందిరమ్మ ఇల్లా మంజూరి కొరకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినెల సమావేశం ఏర్పాటు చేసి సభ్యులందరూ జర్నలిస్టుల సహాయనిధి ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఆ నిధితో ఆపదలో ఉన్న తోటి పాత్రికేయులకు సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమని దానిని దృష్టిలో పెట్టుకొని నేను కూడా జర్నలిస్టుల సంక్షేమ నిధి కోసం స్థానిక, స్థానికేతర నాయకుల సహకారంతో సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తానని అలాగే ప్రతి జర్నలిస్టుకు ప్రమాద బీమా, పోస్టల్ బీమా సౌకర్యాలు కల్పించేందుకు అన్ని విధాల పార్టీలకతీతంగా అందరి సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. అంతకుముందు తన గెలుపులో భాగస్వామ్యమైన మెట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులకు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు ప్రతి ఒక్కరిని సాలువతో ఘనంగా సన్మానించారు. మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులందరికీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ గోపాల చారి, జగిత్యాల సీనియర్ రిపోర్టర్లు మదన్మోహన్, అంజయ్య, రాకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, మహమ్మద్ హైదర్ అలీ, అల్లె రాము కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్,
సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, నరేష్, కార్యవర్గ సభ్యులు బాసెట్టి హరీష్, నాగిరెడ్డి రఘుపతి, సాజిత్ పాషా, నిమిష కవి రాజేష్, పవిత్ర, ఇందూరి నరేష్, మనోజ్, శ్రీకాంత్, వేణుగోపాల్, సయ్యద్ గౌస్ మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజరి శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , బాసెట్టి హరీష్ ,విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్ ,బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

**తొర్రూరు, జులై 15, మన సాక్షి :**



అంతర్జాతీయ యువ నైపుణ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ కేంద్రంలోని సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం మేరా యువ భారత్ సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ రత్న మాల మాట్లాడుతూ యువత ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డిజిటల్ నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలి అని సూచించారు. నైపుణ్యంతో కూడిన యువతే దేశ అభివృద్ధికి బలమని, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. పోటీల్లో విజేతలైన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మౌనిక, అధ్యాపకులు ఆసియా తస్నీమ్, బిందు, స్వరూప పాల్గొన్నారు...

## ఆవులను తరలిస్తే కఠిన చర్యలు

**ధర్మారం, జూలై 15,మన సాక్షి:**



ధర్మారం గ్రామంలో వాహన తనిఖీ చేస్తుండగా ఒక బొలెరో వాహనం నెం - టీఎస్ 02 యు బి 8787 ,ని ఆపి తనిఖీ చేయగా అందులో నాలుగు ఎద్దులు మరియు నాలుగు దూడలను క్రూరమైన పద్ధతిలో వాటికి ఎలాంటి ఆహారం ఇవ్వకుండా తీసుకువెళ్తున్నారు, ఇట్టి దానిపై విచారించగా ఇట్టి వాహనం యొక్క యజమాని అయినా మొహమ్మద్ హుస్సేన్, కరీంనగర్ అను వ్యక్తి రాజారాంపల్లి వార సంత లో ఇట్టి ఎద్దులను మరియు దూడ లను కొని అట్టి వాటిని తన వాహనంలో ఎక్కించుకుని కరీంనగర్ కి తీసుకువెళు _ండగా ఇట్టి వాహనం పై వాహన యజమాని, డ్రైవర్ లపై కేసు నమోదు. చేసినట్టు ధర్మారం ఎస్ఐ ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**తొర్రూరు, జూలై 15, మన సాక్షి :**




తొర్రూరు మున్సిపల్ కార్యాలయంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి సంబంధించి ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి మున్సిపల్ కమిషనర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మున్సిపల్ కార్మికులకు వేతనాలు ప్రతి నెల 5వ తేదీలోపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు మూడు నెలలకోసారి వేతనాలు ఇవ్వడం వల్ల కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. అదేవిధంగా కార్మికులకు సబ్బులు, కొబ్బరినూనె, ఇతర రక్షణ సామాగ్రి అందించాలని, ప్రతినెల పీఎఫ్ చెల్లింపులు, ఈఎస్ఐ కార్డులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కమిషనర్ స్పందించి వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వేల్పుల మహేందర్, టీఏంవై తొర్రూర్ యూనియన్ అధ్యక్షుడు మంగళపల్లి రామస్వామి, కార్మిక నేతలు కరెంటు సోమయ్య, నరసింహ, యాకయ్య, నరేష్, రాజు, మహేష్, శ్యామ్, వెంకన్న, ఎల్లయ్య, మురళి, నరసమ్మ, ఉపేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ సరస్వతి మందిర్ పాఠశాలకు రోటరీ క్లబ్ చేయూత



**శంకర్‌పల్లి,జులై 15,మన సాక్షి:**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీ సరస్వతి మందిర్ పాఠశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్టిక్ మొయినాబాద్ వారు చేయూతనందించారు. ఈ సందర్భంగా మంగళవారం క్లబ్ అధ్యక్షుడు ఓదెల రాజశేఖర్ ఆధ్వర్యంలో పాఠశాలకు అదనపు తరగతులను సమకూర్చి క్లబ్ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ప్రెసిడెంట్ రాజశేఖర్, సభ్యులు పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఆరవ తరగతి వరకు చదివే 200 మంది విద్యార్థిని, విద్యార్థులకు క్లబ్ తరఫున స్కూల్ బ్యాగులను, స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేశారు. ఓదెల రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల తరఫున క్లబ్ టీం సభ్యులకు ప్రధానోపాధ్యాయురాలు శిరీష కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ శివాని తిత్రివాలా, శాంతి, రవీందర్ అగర్వాల్, శ్యామ్ పాల్ రెడ్డి, యశ్వంత్ శభాక్, పాఠశాల సమితి కమిటీ అధ్యక్షుడు డా. జయప్రకాష్, బచ్చు రామ్మోహన్, శ్రీపాల్ రెడ్డి, గోపాల్, దండు రాఘవేందర్, మిరియాల విశ్వనాథ్, దిలీప్, మిరియాల శ్రీనివాస్, మోకిల నరసింహారెడ్డి, పురం గోపికృష్ణ, పురం రామకృష్ణ, లింగం, ఉపాధ్యాయులు, సమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో కార్యదర్శుల పాత్ర కీలకం

**నారాయణపేట టౌన్,జూలై 15,మన సాక్షి :**



గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యద ర్శుల పాత్ర కీలకమని ఇంచార్జి డి.పి. ఓ. పి.సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగ ళవారం సింగారం చౌరస్తా దగ్గర ఉన్న డిఎంహెచ్వో కాన్ఫరెన్స్ హాల్లో భారత ప్రభుత్వం పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం సిబ్బంది, పెన్షన్ల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం, గ్రామ సభలపై ఎంపిక చేసిన కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీ రాజ్ 2018 –చట్టం ప్రకారం గ్రామస్థాయిలో జరుగు తున్న ప్రతి కార్య క్రమం, ప్రజలకు అందాల్సిన సేవలు, అభివృద్ధి పనులపై గ్రామసభల్లో చర్చ జరిగేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ పథకా లను అర్హులైన వారికి దక్కేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని ఉత్తమ పంచాయతీలుగా కార్యదర్శులు వాటిని తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డియల్.పిఓ మాస్టర్ ట్రైనర్,రిటైర్డ్ డి. పి. ఓ. కృష్ణ, ఎం. పి. డి. ఓ. సుదర్శన్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమల అభివృద్ధికి సంఘం నాయకులు కృషి చేయాలి

**శంకర్‌పల్లి,జులై 15,మన సాక్షి:**



కురుమల అభివృద్ధికి కురుమ సంఘ నాయకులు కృషి చేయాలని శంకర్‌పల్లి మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య పిలుపునిచ్చారు. శంకర్‌పల్లి మండలం కొండకల్ గ్రామంలో మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య, ఉపాధ్యక్షుడు మోత్కుపల్లి అశోక్ సమక్షంలో కొండకల్ గ్రామం కురుమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. కొండకల్ గ్రామ కురుమ సంఘ అధ్యక్షుడుగా గుత్తి వెంకన్న, ఉపాధ్యక్షుడిగా తైదల రవిచంద్ర, ప్రధాన కార్యదర్శిగా కడమెన అశోక్, కార్యదర్శులుగా గోరీగ శ్రీహరి, చీర విట్టల్, కోశాధికారిగా భానుర్ రాఘవేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ... ఈ విధంగా గ్రామ గ్రామాన సంఘం కమిటీలు ఏర్పాటు చేసి కురుమల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, గ్రామ పెద్దలు, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ



**కోటగిరి, జులై 15,మన సాక్షి:**

పోతంగల్ మండల కేంద్రంలోని కుల సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత పోతంగల్ హనుమాన్ మందిరం, ఆబాది హనుమాన్ మందిరం దగ్గర నుంచి, బోనాలతో మహిళలందరూ, పోతురాజుల విన్యాసాలతో, చిన్నపిల్లలు యువకులు, ఆటపాటలతో, డ్యాన్సులతో, ప్రధాన వీదుల ద్వారా ఊరేగింపుగా, బాజా భజంత్రీలతో, గ్రామ దేవతలకు, బోనాలు, నైవేద్యాలు, సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. పెద్ద పోచమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ... ప్రజలందరూ, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు పండాలని, పెద్ద పోచమ్మ తల్లి అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నపిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ పై దృష్టి సారించాలి

## డీఎస్పీ నల్లపు లింగయ్య

**నారాయణపేట టౌన్,జూలై 15,మన సాక్షి :**



మక్తల్ సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో డి.ఎస్.పి. ఎన్ లింగయ్య మంగళవారం డీఎస్పీ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారించి పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. గ్రేవ్ నాన్ కేసులలో ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలి ఎలా క్రోడీకరించాలి అనే అంశాలపై వివరించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. అక్రమ ఇసుక రవాణా, గంజాయి, గుట్కా, పేకాట స్థావరాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలన్నారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని సూచించారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని పేర్కొన్నారు. లాంగ్ పెండింగ్ కేసుల పరితగతిన పూర్తి చేయాలని, సామాజిక అంశాలు అయిన సైబర్ నేరాలు డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల పైన ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సైదులు, ఎస్ఐ లు భాగ్యలక్ష్మి రెడ్డి, నవీద్, రమేష్, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

# ఆలయ నిర్వాహకులకు బోనాల చెక్కులు అందజేత

**శేరిలింగంపల్లి,జులై 15,మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్ర సంస్కృతి , సంప్రదాయాలకు ప్రతీక బోనాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 92 దేవాలయాలకు మంజూరైన రూ.30,61,000/ ముప్పై లక్షల అరవై ఒక వెయ్యి రూపాయలు మంజూరైన నిధులను చెక్కుల రూపేణ దేవాలయాల కమిటీ ప్రతినిధులకు ఈఓ సత్యనారాయణ ,కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , నార్నె శ్రీనివాస రావు , ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా కన్నుల పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా బోనాలు జరుపుకోవాలని, అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నాను అని, పచ్చడి చైర్మన్ గాంధీ తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గంలోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని ,బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేల బోనాలు నిర్వహించు కొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,మహిళలు,దేవాలయాల కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రసాభాసగా మారిన ఆలయ కమిటీ చెక్కుల పంపిణీ..!

**మల్కాజిగిరి జిల్లా,జులై 16,మన సాక్షి:**



ఇదేమి రాజ్యం,దొంగల రాజ్యం, కాంగ్రెస్ రాజ్యం. అల్వాల్ సర్కిల్ శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. కాంగ్రెస్ కార్యకర్తలు గుండాలుగా మారి దౌర్జన్యం ప్రదర్శించి, ఆడ మగ తేడా తెలియకుండా ప్రవర్తించి పలకలేని దుర్భాషలాడుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తో పాటు మహిళా కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్ పై, బిఆర్ఎస్ నాయకులపై పోలీసుల సమక్షంలోనే జులూమ్ ప్రదర్శించారు. ఈ సమావేశానికి ఇన్చార్జిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రేక్షక పాత్ర వహించి కొంతమంది ఆలయ కమిటీ సభ్యులకు చెక్కులు అందజేయగానే. గొడవకు దిగడం దౌర్భాగ్యం. గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ భర్త మేకల రాము యాదవ్ ను కాంగ్రెస్ నేత లక్ష్మీకాంత్ రెడ్డి దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదేమి రాజ్యం, దొంగల రాజ్యం, కాంగ్రెస్ రాజ్యం, ప్రోటోకాల్ పాటించకపోవడం అమానుషమని ఆవేదన వ్యక్తపరిచారు. అనంతరం అల్వాల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన మేకల రాము యాదవ్, కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, మురుగేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, అనిల్ కిషోర్ గౌడ్, జీకే హనుమంతరావు, లడ్డు నరేందర్ రెడ్డి, చిన్న యాదవ్, చిందం శ్రీనివాస్, శివ గౌడ్, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, శోభన్, ఢిల్లీ పరమేష్, శరణగిరి, పవన్ ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిపిఓ, లైసెన్స్ సర్వేయర్ల పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలి



**- జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**

**నారాయణపేట టౌన్, జూలై 15, మన సాక్షి :**

జి.పి.ఓ,లైసెన్స్ సర్వేయర్ల పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిపిఓ లైసెన్స్ సర్వేయర్ల పరీక్షల కోఆర్డినేషన్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27న ఉదయం 10 గంటలనుండి ఒంటిగంట వరకు, మళ్లీ రెండు గంటల నుండి 5 గంటల వరకు జరిగే పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. చిట్టెం నర్సి రెడ్డి మెమోరియల్ డిగ్రీ కాలేజీలో 150 మంది పరీక్షలు రాస్తారని తెలిపారు. సీసీటీవీ కెమెరానిఘాలో పరీక్ష నిర్వహించాలన్నారు. పరీక్ష జరిగే సమయంలో పట్టణంలోని జిరాక్స్ సెంటర్లను ముసి వేయించాలన్నారు. విద్యుత్ నిరంతరం ఉండేలా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీ లింగయ్య, డి ఎం హెచ్ ఓ జయచంద్ర మోహన్, డిఐఈఓ సుదర్శన్, ఏడి సర్వేయర్, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్ లు, ఆర్ టి సి డిపో మేనేజర్ లావణ్య, ఎ. ఓ. జయసుధ తదితరులు పాల్గొన్నారు.

# వర్షం కోసం రైతన్నలు ఎదురు చూపులు..!

**- ముదిరిపోతున్న వరి నారుమడి**

**మంగపేట జూలై 15, మన సాక్షి:**



వర్షాకాలం ప్రారంభమై రెండు కార్తేలు వెళ్లిపోయినప్పటికీ సరైన వర్షాలు పడకపోవడంతో వర్షం కోసం మళ్లీ ఎదురు చూసే రోజులు వచ్చాయి. వానాకాలం ప్రారంభమై నైరుతి రుద్దుపవనాలు ముందుగానే వచ్చాయి. ఆకాశంలో మేఘాల రోజు దట్టంగా కమ్ముకుంటున్న వర్షాలు జాడ మాత్రం లేదు. మృగశిర కార్తి ముందు మూడు రోజుల పాటు మండలంలో సిరిజల్లలతో కురిసిన వర్షం ఆ తర్వాత మళ్లీ వర్షాలు పడలేదు. కానీ రెండు రోజులు వర్షాలు పడ్డాయి దీంతో రైతులు బోరు బావుల్లో వద్ద నారుమడులు పోసుకున్నారు. కానీ చెరువు కుంటల కింద దున్న కాలు దున్నారు. నారు పోసుకునేందుకు విత్తనాలు తెచ్చి పెట్టుకున్నారు. వర్షాలు పడకపోవడంతో ఇక్కడ రైతులు అయోమయంలో పడిపోతున్నారు. మంగపేట మండలంలోని వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్నలు, పండిస్తారు.

**ముదిరిపోతున్న నారుమల్లు:**

మండలంలోని కమలాపురం గ్రామపంచాయతీ కవలకుంట చేరువు పరిధిలోని 200 పైగా సాగుకు అనుకున్నా రైతుల ఏర్పాటు చేసుకున్నారు. నారు మడులు. బోరు బావల వద్ద ఇప్పటికి తుకాలు పోసుకొనగా, ఈ తుకలు ముదిరిపోతున్న వర్షాలు పడడంతో రైతులు ఆందోళన గురవుతున్నారు.

# పాఠశాలకు పూర్వ విద్యార్థులు బెంచీలు అందజేత



**కోటగిరి, జులై 15,మన సాక్షి:**

పోతంగల్ మండలం జెడ్ పి హెచ్ ఎస్ కరేగాం పాఠశాలలో చదివిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు 2003-04 బ్యాచ్ విద్యార్థులకు గుర్తుగా పాఠశాలలో మంగళవారం 10 బెంచీలు అందజేశారు. పూర్వ విద్యార్థులు సొంత ఖర్చులతో బెంచీలు తయారు చేయించి ఇచ్చారు.ఈ మేరకు బెంచిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.అదే పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా పని చేసిన కోటగిరి గ్రామ నివాసులు, ఎం గణేష్ బాబు, స్కూలుకు ఇంటర్నెట్ కనెక్షన్ మరియు 40 ఇంచెస్ రెండు కలర్ టీవీలు వితరణ చేశారు. ఉపాధ్యాయులకు,పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కొలంబస్, ప్రభాకర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, నాగ్ నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

**తొర్రూరు,జులై 15, మన సాక్షి :**



మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు పట్టణంలోని లయన్స్ భవనంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, సూరారం (హైదరాబాద్) సహకారంతో మంగళవారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పదిమంది స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొని, శిబిరానికి వచ్చిన ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. వివిధ రకాల టెస్టులు, అవసరమైన ఆపరేషన్లు, మందులు పూర్తిగా ఉచితంగా అందించామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు సుర్ణం రాంనరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మూడుపు రవీందర్ రెడ్డి, కోశాధికారి మదనపల్లి శ్రీనివాస్, ముఖ్య అతిథులుగా రాజేందర్ రెడ్డి, లక్ష్మీ నరసింహారావు, నరేష్, శిబిరాల నవీన్ కుమార్, వెంకట్ రెడ్డి, శారద, కిరణ్ కుమార్, వెంకన్న, వెంకటేశ్వర్లు, యాదగిరి రెడ్డి, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు...

# విజయ్ డైరీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక




**సికింద్రాబాద్,జూలై 15, మన సాక్షి:**

టిజిడిడిసిఎఫ్ విజయ్ డైరీ (తెలంగాణ) స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ బి 22(ఐ ఎన్ టి యు సి)నూతన కార్యవర్గాన్ని మంగళవారం లాలాపేటలోని కార్యాలయంలో ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షుడిగా సాల యాదగిరి,వర్కింగ్ ప్రెసిడెంట్ పోరికా అశోక్ కుమార్,జనరల్ సెక్రెటరీ గోశిక బాల ప్రసాద్, జాయింట్ జనరల్ సెక్రెటరీ కె.శ్రీధర్,అడిషనల్ జనరల్ సెక్రెటరీలుగా విజయలక్ష్మి, ఉమా మాటూరి,కోశాధికారులుగా పి.నిఖిల్ కుమార్,ఎస్ మౌనిక,ఉమెన్స్ వెల్ఫేర్ షీ టీం సభ్యులుగా ఆర్ విజయ్ లక్ష్మి,ఉదయ్ శ్రీ, హారతిలు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కమిటీ నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ విజయ డైరీ కార్మికుల సమస్యలు పరిష్కరించడం కోసం నూతన కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ఎవరికి ఇలాంటి సమస్యలున్న కమిటీ దృష్టికి తీసుకు వస్తే త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో విజయ డైరీ వర్కర్స్,యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో పిల్లలకు అన్ని వసతులు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

**నారాయణపేట టౌన్, జూలై 15, మన సాక్షి:**



నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎంఈవో కార్యాలయం ఆవరణలో గల భవిత కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆ కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు మొత్తం ఎంతమంది ఉన్నారని, వారికి విద్యా బోధన ఎలా చేస్తున్నారని ఆమె అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. విద్యా బోధన పరికరాలను, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. పిల్లల కు రవాణా ఛార్జీలు ఎలా చెల్లిస్తునారని ఆరా తీశారు. కేంద్రంలో వాష్ బేసిన్, మరుగు దొడ్లు లేకపోవండపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పక్కనే మరుగుదొడ్లు ఉన్నాయని, కానీ నీటి వసతి లేక నిరుపయోగంగా మారాయని ఎంఈవో బాలాజీ కలెక్టర్ కు తెలపడంతో స్పందించిన కలెక్టర్ ఒక్కరోజులో మరుగుదొడ్లకు నీటి వసతి కల్పించి మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని మున్సిపాలిటీ కమిషనర్, ఎంపీడీఓను ఆదేశించారు.ఎమ్మార్సీ భవనాన్ని కూడా పరిశీలించారు.

# తల్లిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకులు..!

**- ఆర్డీవోకు ఫిర్యాదు**

**జగిత్యాల,జులై 15,మన సాక్షి:**



కొడుకులు,కోడళ్లు తనను పోషించక పోగా ఇంట్లోంచి కొట్టి గెంటి వేశారని సారంగపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన తులసి వెంకటవ్వ సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించింది. ఆయన సాయంతో ఆర్డీవో మధుసూదన్ కు మంగళవారం ఫిర్యాదు చేసింది. కొడుకులు విదేశాలకు వెళ్లి బాగా సంపాదిస్తున్నా తనకు తిండి పెట్టక కొట్టి ఇంట్లోంచి వెళ్ల గొట్టిన కొడుకులు జగన్,మహేష్,కోడళ్లు గంగ,గౌతమిలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో మధుసూదన్ మాట్లాడుతూ వయో వృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి పిల్లలదేనని, లేని తీరుకు జైలు శిక్ష,జరిమానాలు తప్పవని హెచ్చరించారు.ఫిర్యాదు మేరకు ఆ ఇద్దరు కొడుకులు,కోడళ్లపై వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి),సెక్షన్ 4(1),సెక్షన్ 24 ప్రకారం కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేయాలని వృద్ధుల చట్టం అసిస్టెంట్ పద్మజ ను ఆదేశించారు.ఆ వృద్దురాలి వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి , ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు, దిండిగాల విఠల్ , సత్య నారాయణ, తదితరులున్నారు.

# ఎమ్మెల్యేని కలిసిన డబుల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**శేరిలింగంపల్లి,జులై 15,మన సాక్షి:**

హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మంగళవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమరి ఆధ్వర్యంలో తమకు సాయి నగర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించినదుకు చాలా సంతోషంగా ఉంది. మీకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీకి వారు కృత్షతలు తెలిపారు.అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంనకు ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, విధి దీపాలు ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్డు ను వేయాలని, మంచి నీటి బోరు ఒకటి వేయించాలని ఎమ్మెల్యే గాంధీని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో పర్యటిస్తానని, చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని, కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. అన్ని రకాల మౌలిక వసతులు కలిపిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుదేశ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రవణ్ కుమార్, జనరల్ సెక్రటరీ చంద్రయ్య, జాయింట్ సెక్రటరీ సక్రూ,ట్రెజరర్ నర్సింహ రెడ్డి, అడ్వైజర్లు శ్యామ్, నర్సింలు, ఎక్జిక్యూటివ్ మెంబర్లు కూర్మయ్య,మహేందర్, సాయిరాం, సూర్య, మెంబర్స్ , శ్రీను,అర్జున్, దుర్గయ్యా, నికరణ, శంకర్, సాయి కుమార్, నవీన్, రాజు, యేసు, మోజేశ్, జైపాల్,సునీల్, రాములు, క్రాంతి, అభిలాష్, ఆనంద్, సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్**

**గోదావరిఖని,జూలై 15, మన సాక్షి మన:**

టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకున్న అన్ని పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశించారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళ వారం ప్రదాన రహదారి డివైడర్ లో మొక్కలు నాటిన అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె . అరుణ శ్రీ తో సమావేశం అయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థ ఎన్నికలు రానున్న దృష్ట్యా కోడ్ కంటే ముందే శంఖుస్థాపన చేసుకున్న అన్ని పనులు పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని పని చేయాలని అన్నారు .



ఏక కాలంలో వివిధ చోట్ల జరుగుతున్న అభివృద్ది పనులు పర్యవేక్షించేందుకు ఇంజనీరింగ్ అధికారులు వేర్వేరు బృందాలుగా వెళ్లాలని అన్నారు. డివిజన్ లోని చిన్న చిన్న వీధులలో రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించాలని అన్నారు.కొత్తగా రామగుండం నగర పాలక సంస్థలో విలీనమైన లింగాపూర్ వైపు పరిశ్రమల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నందున అన్ని రకాల మౌళిక వసతుల కల్పించడానికి సన్నాహాలు చేయాలని అన్నారు.

రాజీవ్ రహదారితో పాటు నగరంలో అన్ని వీధి దీపాలు వెలిగేందుకు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు .ఆర్,బితో పాటు ఇతర విభాగాలు చేపడుతున్న పనులను కూడా త్వరితగతిన నాణ్యతతో పూర్తయ్యేలా నగర పాలక సంస్థ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. వన మహోత్సవం లో నాటిన అన్ని మొక్కలు సజావుగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మహిళా సంఘాలు ఏర్పాటు చేయాలి

**గోదావరిఖని,జూలై 15, మన సాక్షి:**

పేద మహిళలు సభ్యులుగా కొత్త స్వశక్తి సంఘాలు ఏర్పాటు చేయాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పలు కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్డు లోని మహిళా స్వశక్తి భవన్ లో నిర్వహించిన స్టేక్ హోల్డర్స్ సమావేశంలో



ఆయన మాట్లాడుతూ సంఘాలలో చేరడం వలన ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొంది పేద మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సంఘాలలో చేరిన మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలను వివరించారు. అంతకుముందు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట ప్రజా మరుగు దొడ్డి ని పరిశీలించారు. ఆవరణ పరిశుభ్రం చేయించారు. అనంతరం గౌతమి నగర్ కంపోస్ట్ యార్డ్ లో కొనసాగుతున్న వాల్ ఆర్ట్ పెయింటింగ్స్ పరిశీలించారు. డప్పు చప్పుళ్లతో రమేష్ నగర్ లో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై ఇంటింటా అవగాహన కల్పించారు. ఎన్ టి ఆర్ నగర్ లోని మురుగు నీటి కాలువలో పూడిక తొలగింపు కార్యక్రమాన్ని కూడా పర్యవేక్షించారు.

లక్ష్మీ నగర్ లోని

వీధి వ్యాపారులకు పి ఎం స్వనిది పథకం గురించి వివరించారు.ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు కుమార స్వామి , నాగ భూషణం, కిరణ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , వార్డు అధికారులు, మెప్మా టి ఎం సి మౌనిక, సి ఓ లు ఊర్మిళ, శ్వేత, శమంతకమణి, మెప్మా ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎర్రం సంజీవ్..!

**ధర్మారం, జూలై 15,మన సాక్షి:**



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన ఎర్రం సంజీవ్ ,ను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ,వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ నా పై నమ్మకం మీద నాకు ఇచ్చిన ఈ పదవికి తగిన న్యాయం చేసి క్రమశిక్షణ భావనతో ఉంటు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కార్యక్రమాలను, బీసీల సమస్యల పైన బీసీల హక్కుల కోసం పోరాడుతానని చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్ , ఓ బి సిజాతీయ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు నరిగే ప్రవీణ్ కుమార్ పటేల్, తెలంగాణ బీసీ మహిళా రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రజిత పటేల్,రాష్ట్ర అధ్యక్షులు పేదల రిజర్వేషన్ పోరాట సమితి గిరగాని బిక్షపతి గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం పెంట అజయ్ పటేల్ , ముషీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు చామల లవ కుమార్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వినయ్ బాబు, రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**మందమర్రి రూరల్,జులై 15,మన సాక్షి:**

మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు మందమర్రి మండలంలోని చిర్రకుంట గ్రామానికి చెందిన ఆగిడి లక్ష్మికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 60 వేల రూపాయల చెక్కును మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామచందర్ చిర్రకుంట మాజీ సర్పంచ్ ఓ.కొమరయ్య లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమంకోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతుందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ పెద్దాల రాజయ్య సీనియర్ నాయకులు కామెర బాలయ్య దుర్గం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నీటి సరఫరాకు అంతరాయం

**గోదావరిఖని టౌన్,జూలై 15, మన సాక్షి:**

మిషన్ భగీరథ ముర్మూర్ పంప్ హౌజ్ మోటార్ల మరమ్మత్తు పనులు జరుగుతున్న కారణంగా రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో నల్లాల ద్వారా నీటి సరఫరాకు బుధవారం నీటి సరఫరాకు అంతరాయం కలుగనున్నదని అడిషనల్ కలెక్టర్ రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. మరుసటి రోజు సరఫరా యధావిధిగా కొనసాగుతుందని, ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని కోరారు.

## పంట పొలాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీరు

**కల్లూరు, జులై 15,మన సాక్షి:**



వర్షాలు పడక నీళ్లు లేక రైతులు వేసినటువంటి పంట పొలాలు ఎండిపోతుంటే రైతులందరూ కలిసి మాజీ ఖమ్మం జిల్లా రైతు సమన్వయ సమితి కమిటీ సభ్యులు పసుమర్తి చందర్రావు అధ్యక్షతన రైతు పక్షం నాయకులతో పత్రికా సమావేశం నిర్వహించి రైతులు తమ పంట పొలాలు నీళ్లు లేక ఎండిపోతున్నాయని ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయం మంత్రి తుమ్మల నాగేశ్వరావు,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ల కు పత్రిక సమావేశం ద్వారా విన్నవించుకోవడం జరిగింది. ఈ సందర్భంలో రైతుల బాధలు తెలుసుకున్న ఉప ముఖ్య మంత్రి బట్టి విక్ర మార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తక్షణమే స్పందించి సీతారామ ప్రాజెక్ట్ నుంచి నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీళ్లు విడుదల చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కో అప్షన్ సభ్యులు షేక్ యాకూబ్ అలీ, మాజీ ఎంపీటీసీలు దామల రాజు,

దాసరి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ బంకా బాబు, సత్తుపల్లి నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు పాప బత్తిని నాగేష్, కళ్యాణపు వెంకటేశ్వరరావు,యాసా శ్రీకాంత్, షేక్ ఈసూబ్, గుమ్మడిదల ప్రవీణ్,రైతులు పిచ్చిరెడ్డి, కుసునూరు బాల నాగేశ్వరరావు, పోట్రు రామారావు, గుండ్ల రవీంద్ర, కుంచాల గురవయ్య, ఉబ్బన దేవదాసు, దొంగల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం..!



**ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం పర్ణిక రెడ్డి**

**నారాయణపేట టౌన్, జూలై 15, మన సాక్షి :**

నారాయణపేట నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అందజేస్తామని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు.మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్ లో నియోజకవర్గంలోని మరికల్, ధన్వాడ,దామరగిద్ద,నారాయణపేట్ మండలం, టౌన్ కు చెందిన సుమారు 75 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి రెండేళ్లలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందచేశామన్నారు. రెండు లక్షల రుణమాఫీచేసి రైతు సంక్షేమానికి కృషి చేశామన్నారు. అంతేకాకుండా నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంలో ప్రారంభించి త్వరలో ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించడం

జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇవ్వని హామీలను సైతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ ఆరోగ్యశ్రీ, రేషన్ షాప్ లలో సన్న బియ్యంలతోపాటు పదేళ్లలో ఇవ్వని కొత్త రేషన్ కార్డులను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజల సంక్షేమానికి పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంను వచ్చే స్థానిక సంస్థ ల ఎన్నికల్లో మళ్ళీ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, ఆర్టీవో బోర్డ్ సభ్యులు పోషల్ రాజేష్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమూద్ ఖురేషి, యూసుఫ్ తాజ్, పళ్ళ అనిల్, వెంకు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమాతా పోల్కమ్మదేవి దేవాలయంలో ఆషాఢ మాస పూజలు

**నారాయణపేట టౌన్, జూలై 15, మన సాక్షి :**



నారాయణపేట జిల్లా కేంద్రం పళ్ల బుజుర్గ్ జంగిడిగడ్డలో ఉన్న శ్రీ శ్రీ మాతా పోల్కమ్మదేవి దేవాలయంలో మంగళ వారం భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు ఆషాడ మాసంప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసి తదనం తరం భక్తులకు అన్నదానం చేశారు. అన్నదానానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నదానానికి క్వింటాల్ బియ్యాన్ని అందజేసినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. అమ్మవారి దేవాలయంలో జరిగిన పూజలకు వందలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులతో పాటు ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, శివరాజ్, ఎం.సంతోష్, నందుకుమార్, మన్నె గోపాల్, నాగురావు, కృష్ణ యాదవ్, అనిల్, శ్రీనివాస్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం పిల్లలకు ఆహారాన్ని అందించాలి

**- జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**జగిత్యాల, జులై 15,మన సాక్షి:**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థుల బోధన, వసతి, ఆహార సదుపాయాలను, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్త,అనవసర మొక్కలు తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వంటగదిలో వాడుతున్న కూరగాయలు, బియ్యం, నూనె తదితర వంట పదార్థాల నాణ్యతను పరిశీలించి, తాజా పదార్థాలు వాడాలని సూచించారు. పాలు, పెరుగు వంటి ప్రోటీన్ ఆహారం విద్యార్థులకు సమయానికి అందించాలన్నారు. రోజువారి మెనూ ప్రకారం పిల్లలకు ఆహారాన్ని అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తహసిల్దార్ వరందన్, డీసీఓ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుస్మిత మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ



**కూకట్ పల్లి, జులై 15,మన సాక్షి:**

టీపీసీసీ ఉపాధ్యక్షులు,కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో యువనేత గాదె శివ చౌదరి ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీలో పేదవారికి, అలాగే జిహెచ్ఎంసి లో పనిచేసే కార్మికులకు చీరల పంపిణీ చేశారు. అనంతరం వివేకానంద నగర్ కాలనీలోని రాజేశ్వరి అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ చౌదరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ లాంటి వ్యక్తి కూకట్ పల్లి నియోజకవర్గానికి రావటం అదృష్టమన్నారు. ప్రజల కోసం ప్రతినిత్యం 16 గంటలు పని చేస్తున్నారన్నారు. ఇలాంటి వ్యక్తి పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉండడానికి కారణం సిగాచి పరిశ్రమలో 52 మంది, అలాగే కల్తీ కల్లుతో 9 మంది మరణించడం కూడా వారి అభిమానులు కూకట్ పల్లి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పుట్టినరోజు కార్యక్రమాలు, సేవాభావంతో కార్యక్రమాల రూపంలో నిర్వహించారు. ఈ విషయంలో అందరికీ పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, టీపీసీసీ సెక్రెటరీ గాలి బాలాజీ, అవనిగడ్డ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మూర్తి, డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ నితీష్ గౌడ్, జిల్లా మహిళా జనరల్ సెక్రటరీ జ్యోతి, బి బ్లాక్ మహిళా ప్రెసిడెంట్ సంధ్య, వైస్ ప్రెసిడెంట్ కల్పన, బండి సుధ, హరి ప్రసాద్ నాయుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, నాయకులు , మహిళా కాంగ్రెస్ నాయకురాలు, బ్లాక్ మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి వారికి అపూర్వలంకరణ

**మల్కాజిగిరి,జులై 15,మన సాక్షి:**



అలంకారాలకు నిలయం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో స్వామివార్లకు అలంకరణలకు కొదవలేదు. ఇందుకు నిదర్శనం నేటి మంగళవారం ఉపాలయంలో కొలువుదీరిన సంకట వియోచన ఆంజనేయ స్వామివారికి అపూర్వలంకరణ. ఆనంద్ బాగ్ చౌరస్తా దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో కొలువుదీరిన శ్రీవారు నిత్యాలంకృతుడై అనునిత్యం భక్తులను అనుగ్రహిస్తున్నారు. నేటి మంగళవారం సందర్భంగా ఆలయంలోని ఉపాలయంలో వేంచేసియున్న స్వామివారి క్షేత్రపాలకుడు సంకట విమోచన ఆంజనేయ స్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం,అపూర్వలంకరణ, ఆకు పూజ, సింధూర పూజ, వడమాల సేవా తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించిన ఆలయ అర్చకులు తులసి వేంకట రమణా చార్యులు. వేంకటేశ్వర స్వామి వారితోపాటు సంకటాలు తొలగించమని ఆంజనేయస్వామి వారిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాద లు స్వీకరించారని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి అన్నారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ ప్రపంచంలోనే మొట్టమొదటి అలంకారాలకు నిలయం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంగా నిలిచింది అనడానికి ఎలాంటి సందేహం లేదని అన్నారు. ప్రతి ఆలయంలో అర్చకులు అర్చకత్వం చేస్తారు. కానీ ఈ ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు, అర్చకులు తులసి వేంకట రమణ చార్యులు అర్చకత్వంతో పాటు స్వామివారి సేవ అనగా నిత్యం స్వామివార్లను విశేషాలంకరణ లో భక్తులను అనుగ్రహించేలా అలంకరణ చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.